


క్లస్టర్ కష్టాలు..!

కర్నూలు, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): దక్షిణ దేశంలో తొలి క్లస్టర్ విశ్వ విద్యాలయం అది. గత వైసీపీ ప్రభుత్వం అలసత్వం విద్యార్థులను శాపంగా మారింది. పాలకుల నిర్లక్ష్యం నీడలో మగ్గిపోతుంది. కష్టాల్లో మగ్గుతున్న క్లస్టర్ వర్సిటీని బాగు చేయండి..! అంటూ విద్యార్థులు ఏకరువు పెడుతున్నారు. కర్నూలు నగర శివారులో జగన్నాథగట్టుపై 50.5 ఎకరాల విస్తీర్ణంలో శాశ్వత భవనాలు నిర్మాణాలకు శ్రీకారం చుట్టారు. గత వైసీపీ ప్రభుత్వంలో నిధులు ఇవ్వకపోవడంతో పనులు అసంపూర్తిగా ఆగిపోయాయి. అంతేకాదు అప్పటి ప్రభుత్వంలో నంబర్-2గా చెప్పుకునే ఉమ్మడి కర్నూలు జిల్లాకు చెందిన ఓ మంత్రి అండదండలతో నిబంధనలు తుంగలో తొక్కేశారు. యూనివర్సిటీ రిజిస్ట్రార్‌కు తెలియకుండానే మ్యాపింగ్ చేసి అక్రమంగా బిల్లులు చెల్లింపులు చేశారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ వ్యవహారంలో ఆనాటి మంత్రి పాత్ర ఉందని సమాచారం. అప్పుడే గవర్నర్, సీఎంవో, ఆర్థిక ప్రిన్సిపల్ సెక్రెటరీలకు ఫిర్యాదులు వెళ్లాయి. సీఎం చంద్రబాబు, రాష్ట్ర మానవవనరులు అభివృద్ధి శాఖ మంత్రి లోకేశ్ జోక్యం చేసుకొని కర్నూలు క్లస్టర్ యూనివర్సిటీ కష్టాలు తీర్చాలి.. నిధులు మంజూరు చేసిన అసంపూర్తి పనులు పూర్తి చేయాలని పలువురు కోరుతున్నారు.

(మిగతా 6లో..)



కర్నూలు నగర శివారులో జగన్నాథ గట్టుపై అసంపూర్తిగా క్లస్టర్ యూనివర్సిటీ భవనాలు

- జగన్నాథగట్టుపై 50.5 ఎకరాలు కేటాయింపు
- రూ.139 కోట్లతో శాశ్వత భవనాలు నిర్మాణాలకు శ్రీకారం
- వైసీపీ హయాంలో ఓ మంత్రి అండతో అడ్డగోలు చెల్లింపులు
- రిజిస్ట్రార్‌కు తెలియకుండానే మ్యాపింగ్
- నిబంధనలకు విరుద్ధంగా రూ.36 కోట్లు చెల్లింపులు
- క్లస్టర్ వర్సిటీ ప్రగతిపై టీడీపీ కూటమి ప్రభుత్వం దృష్టి సారించాలి



ధర్మపథంలో కళాకారుల ప్రదర్శన

శ్రీశైలం, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): శ్రీశైలం మహాక్షేత్రంలో కార్తీక మాసోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. మంగళవారం మల్లికార్జున స్వామి, భ్రమరాంబ అమ్మవార్ల దర్శనార్థం భక్తులు వేలాదిగా తరలివచ్చారు. ఆలయ ఉత్తర మాడవీధిలో, దేవాలయం ఎదురుగా ఉన్న గంగాధర మండపం వద్ద భక్తులు దీపారాధనలను చేశారు. సాయంత్రం ఆలయ ధ్వజస్తంభం వద్ద ఆకాశ దీపం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇదిలా ఉండగా ధర్మపథంలో భాగంగా నిర్వహిస్తున్న నిత్యకళారాధన కార్యక్రమంలో సాయంత్రం మహబూబ్‌నగర్‌కి చెందిన సాయికృపా కూచిపూడి కళాక్షేత్రం బృందం చేపట్టిన సంప్రదాయ నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది.



మద్యం, ఇసుక జోలికి వెళ్లవద్దు

- ప్రజా సేవకే అంకితమవ్వాలి
- కార్యకర్తల త్యాగాల వల్లే గెలిచాం
- వారిని నిర్లక్ష్యం చేయకండి
- ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకొస్తే సహించేది లేదు
- జిల్లా ఎమ్మెల్యేలకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం

కర్నూలు, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): 'ఎమ్మెల్యేలం అనే అహం వీడండి.. కార్యకర్తల త్యాగాలు వల్లే గెలిచామనే వాస్తవాన్ని మరవద్దు. కార్యకర్తలను ఎట్టిపరిస్థితుల్లోనూ విస్మరించకండి. ప్రజలతో ఉంటూ ప్రజా సేవకే అంకితమవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉంది. జమిలి ఎన్నికలు వచ్చినా మనం సిద్ధంగా ఉండాలి. ప్రభుత్వం ఉచిత ఇసుక, మద్యం పాలసీలను ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోంది. వాటి జోలికి వెళ్లవద్దు..' అంటూ టీడీపీ అధినేత, సీఎం నారా చంద్రబాబు జిల్లా ఎమ్మెల్యేలకు దిశానిర్దేశం చేశారు. టీడీపీ కూటమి ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత పూర్తిస్థాయి బడ్జెట్ సమావేశాలు సోమవారం ప్రారంభమయ్యాయి. బడ్జెట్‌తో పాటు వివిధ అంశాలపై టీడీపీ ఎమ్మెల్యేలకు సీఎం చంద్రబాబు శిక్షణ ఇచ్చారు. ఓ వైపు ప్రభుత్వ విధానాలు వివరిస్తూ మరో వైపు ఎమ్మెల్యేలకు దిశానిర్దేశం చేస్తూనే.. ఇసుక, మద్యం వ్యాపారాల్లో అడుగు పెట్టి పార్టీకి, ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకురావద్దని, అలా ఎవరైనా వ్యవహరిస్తే ఉపేక్షించే ప్రసక్తే లేదని ఘాటుగా హెచ్చరించారు.

ఇసుక, మద్యం వాప్యారాల్లో జోక్యం వద్దు


ఉచిత ఇసుక, మద్యం పాలసీలను రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోంది. గత ప్రభుత్వం ఇసుక దోపిడి చేసింది. సామాన్యులకు ఉపాధి లేకుండా చేసింది. అదే క్రమంలో మద్యం పాలసీలని భ్రష్టుపట్టించిన సంగతి తెలిసిందే. ఇసుక, మద్యం విషయంలో మనం నిక్కచ్చిగా ఉందాం. ఏ పల్లెల్లోనైనా వంకలు, వాగుల్లో ఇసుకను ఎద్దుల బండ్లు, ట్రాక్టర్లలో కావాల్సిన వాళ్లు ఉచితంగా తీసుకెళ్లవచ్చు. అదే క్రమంలో మద్యం పాలసీని కూడా పక్కాగా అమలు చేస్తున్నాం. ఈ విషయంలో ఎమ్మెల్యేలు, వారి పేరు చెప్పుకొని పార్టీ నాయకులు ఎవరు కూడా జోక్యం చేసుకోవద్దు. ఉమ్మడి కర్నూలు జిల్లాల్లో కొందరు ఎమ్మెల్యేలు ఉచిత ఇసుక, మద్యం అమ్మకాల్లో జోక్యం ఉన్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయి. ఏ ఎమ్మెల్యేలు ఏం చేస్తున్నారో నిఘా వర్గాల ద్వారా సమాచారం ఉంది. ఈ రోజు నుంచి మారకపోతే పాత చంద్రబాబు చూస్తారు.

ప్రజా సేవకే అంకితం అవ్వాలి

సేవ చేస్తారనే మిమ్మల్ని ప్రజలు ఎమ్మెల్యేలుగా ఎన్నుకున్నారు. వారి మధ్యనే ఉంటూ ప్రజా సేవకు అంకితం కావాలి. పార్టీ కార్యకర్తలు త్యాగాలు చేస్తేనే విజయం సాధించామన్న వాస్తవాన్ని ఏ ఒక్కరూ మర్చిపోవద్దు. కార్యకర్తల అభ్యున్నతి కోసం పని చేయాలి. ఎట్టి పరిస్థితుల్లోనూ వారిని విస్మరించవద్దు. కష్టపడిన కార్యకర్తలను గుర్తించి నామినేటెడ్ పదవులు ఇస్తున్నాం. నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు కూడా ఇదే విధానం అమలు చేయాల్సిందే.


కర్నూలు జిల్లాలో సమస్యలు వాస్తవమే

ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఇటు పార్టీలోనూ.. అటు గ్రామాల్లోనూ పలు సమస్యలు ఉన్నాయి. వాటిపై నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు కూడా వారిస్థాయిలో కూడా ఫోకస్ పెట్టాలి. అప్పుడే ప్రజలు మళ్లీ ఆదరిస్తారు. కర్నూలు పశ్చిమాన తాగునీటి సమస్య, కరువు, వలసలు ఉన్నాయి. వాటి పరిష్కారానికి ప్రభుత్వం ఏమిచేయాలో ఆలోచిస్తున్నాం. వేదవతి, ఆర్డీఎస్ ప్రాజెక్టులు పూర్తి చేస్తే కొంతవరకైనా వలసలు ఆగుతాయి. ఆ ప్రాజెక్టులు పూర్తి చేయడానికి కృషి చేద్దాం. ఓర్వకల్లు పారిశ్రామిక హబ్‌గా అభివృద్ధి చేసి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రణాళికలు రూపొందించాం. పలు నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు, నాయకుల మధ్య దూరం పెరుగుతోంది. అది మంచి పద్ధతి కాదు.. మేము ఎమ్మెల్యేలమని అహంకారం వీడండి.. నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకొని ముందుకు సాగండి. మామూలుగా అయితే 2029లో సార్వత్రిక ఎన్నికలు వస్తాయి. జమిలి ఎన్నికలకు వెళ్లేందుకు కేంద్రం సిద్ధం అవుతుండడంతో ఏడాది ముందే ఎన్నికలు వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఈ రోజు నుంచి సన్నద్ధం కావాలి.. అని సీఎం చంద్రబాబు ఎమ్మెల్యేలకు సూచించారు.



విద్యార్థినిపై సర్పంచ్ అత్యాచార యత్నం

- ఫోక్సో చట్టం కింద కేసు నమోదు
- మరో ముగ్గురు వైసీపీ నాయకులపై కూడా..



కోసిగి, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): ఓ సర్పంచ్, మరో ఇద్దరు వైసీపీ నాయకులు కలిసి 8వ తరగతి చదువుతున్న బాలికపై అత్యాచార యత్నం చేశారు. ఆలస్యంగా వెలుగు చూసిన ఈ ఘటనపై పోలీసులు స్పందించారు. ముగ్గురిపై ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం మేరకు.. మండలంలోని ఓ గ్రామానికి చెందిన భార్యా భర్తలు తన కుమారుడుతో కలిసి కర్ణాటకకు వలస వెళ్లారు. 8వ తరగతి చదువుతున్న తమ కూతురిని తాత వద్ద వదిలారు. గత అక్టోబరు 30వ తేదీన తన తాతతో కలిసి విద్యార్థిని ఇంటి బయటే నిద్రిస్తుండగా గ్రామ సర్పంచ్ హుశేనీ బాలిక నోరు మూసి బలవంతం చేయబోయాడు. విద్యార్థిని కేకలు వేయడంతో పక్కనే పడుకున్న తాత లేచి హుశేనిని పట్టుకునే ప్రయత్నం చేశాడు. దీంతో తాతను తోసేసి సర్పంచ్ పరారయ్యాడు. సర్పంచ్‌కు తోడుగా వచ్చిన వైసీపీ నాయకులు తోవి వినోద్, మజ్జిగ సూరీలు కూడా పొలాల్లోకి పారిపోయారు. విద్యార్థిని తండ్రితో పాటు కుటుంబ సభ్యులు కోసిగి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో సర్పంచ్ హుశేనీ, తోవి వినోద్, మజ్జిగ సూరీలపై ఫోక్సో చట్టం కింద పోలీసులు కేసు నమోదు చేశారు. నిందితులు పట్టుకునేందుకు ముమ్మర గాలింపు చర్యలు చేపట్టినట్లు సీఐ మంజునాథ్, ఎస్ఐ చంద్రమోహన్ వెల్లడించారు.

ప్రణాళిక శాఖలో అక్రమాలు

- పైసలు లేనిదే అనుమతులు లేవు
- అధికారులు, సిబ్బందిపై సీఎంఓకు ఫిర్యాదు
- అధికారుల గుండెల్లో గుబులు
- ప్లానింగ్ సెక్రటరీలను ప్రశ్నించిన కమిటీ బృందం

కర్నూలు న్యూసిటీ, నవంబరు 12(ఆంధ్రజ్యోతి): నగర పాలక సంస్థ కార్యాలయంలోని పట్టణ ప్రణాళికా విభాగంలో అక్రమలు చోటు చేసుకున్నాయి. గతంలో ఇక్కడ పని చేసి బదిలీపై వెళ్లిన అధికారులు, ప్లానింగ్ సెక్రటరీలు అవినీతికి పాల్పడ్డారని ఓ వ్యక్తి సీఎంఓకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు సీఎం చంద్రబాబు నాయుడు ఆ అధికారులు, సిబ్బందిపై విచారణ చేపట్టాలని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి నారాయణను ఆదేశించారు. ఈ క్రమంలో మంత్రి ఓ కమిటీని నియమించారు. ఇందులో రీజినల్ డైరెక్టర్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ విశ్వనాథ్, రీజినల్ డైరెక్టర్ టౌన్ ప్లానింగ్ సంజీవ్‌కుమార్ కమిటీలో ఉన్నారు. మంగళవారం నగర పాలక కార్యాలయంలో సంబంధిత ప్లానింగ్ సెక్రటరీలను కమిటీ బృందం విచారించారు.

● ఫిర్యాదులో పేర్కొన్న వివరాలు.

ప్రధానంగా డిప్యూటీ సిటీ ప్లానర్ సంధ్యారాణి అక్రమాలు ఎక్కువగా ఉన్నాయని సంబంధిత వ్యక్తి ఫిర్యాదులో పేర్కొన్నారు. సంధ్యారాణి భర్త బీఎండీ రఫిక్ 55వ సచివాలయంలో ప్లానింగ్ సెక్రటరీగా విధులు నిర్వహిస్తున్నారు. గతంలో మాజీ ఎమ్మెల్యే హఫీజ్‌ఖాన్‌కు సన్నిహితంగా ఉంటూ భారీ మొత్తంలో అవినీతికి పాల్పడ్డారనే ఆరోపణలు వచ్చాయి. అంతేగాకుండా సంధ్యారాణి మంగళగిరి డైరెక్టర్ అండ్ టౌన్ ప్లానింగ్ కార్యాలయంలో పని చేస్తున్న డిప్యూటీ డైరెక్టర్ షబ్నమ్ శాస్త్రితో సన్నిహితంగా ఉంటూ భారీ మొత్తంలో ముడుపులు పంపించారనే విమర్శలు ఉన్నాయి. డీసీసీతో పాటు ప్లానింగ్ సెక్రటరీలో వి.దివ్య(బుదవారపేట 33వ సచివాలయం) ఎన్.రూప(డాక్టర్స్ కాలనీ 54వ సచివాలయం) ఎం.రంగనాథ్ (హౌసింగ్‌బోర్డు 55వ సచివాలయంలో) విధులు నిర్వహిస్తున్న వీరంతా సంధ్యారాణి ఆదేశాల మేరకు ఇందులో ప్రమేయం ఉన్నట్లు తెలుస్తోంది. అంతేగాకుండా ఇటీవల నందికొట్కూరుకు బదిలీ అయిన అసిస్టెంట్ సిటీ ప్లానర్ రంగస్వామి, అనంతపురానికి బదిలీ అయిన ఏసీపీ మంజులమ్మ, డోన్‌కు బదిలీ అయిన శబరీష్‌లపై ఆరోపణలు ఉన్నాయి. వీరందరిపై వచ్చిన ఈ అవినీతి ఆరోపణల మీద నగర పాలక కార్యాలయంలో విచారణ చేపట్టారు.




తుంగభద్రకు 192 టీఎంసీలు

- టీబీపీ డ్యాంలో 2024-25 నీటి చేరికపై తుది అంచనా
- ఎల్లెల్సీ, కేసీ వాటాగా 30.793 టీఎంసీలు
- అనంతపురం జిల్లాకు హెచ్చెల్సీ వాటా 29.434 టీఎంసీలకు అంచనా
- టీబీపీ బోర్డు వాటర్ రివ్యూ కమిటీ సమావేశం

కర్నూలు, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): తుంగభద్ర జలాశయంలో 192 టీఎంసీల వరద వినియోగించుకోవచ్చని మంగళవారం జరిగిన టీబీపీ బోర్డు వాటర్ రివ్యూ కమిటీ అంచనా వేసింది. తుంగభద్ర దిగువ కాలువ (ఎల్లెల్సీ) వాటాగా 21.736 టీఎంసీలు, కేసీ కెనాల్ వాటాగా 9.057 టీఎంసీలు చొప్పున కర్నూలు జిల్లాకు 30.793 టీఎంసీలు కేటాయించారు. అనంతపురం జిల్లాకు హెచ్చెల్సీ కాలువకు 29.434 టీఎంసీలు కేటాయింపులు చేశారు. టీబీపీ బోర్డు ఇన్‌చార్జి ఎస్ఈ నీలకంఠరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి కర్నూలు జిల్లా ఇరిగేషన్ సర్కిల్ ఎస్ఈ బి.బాలచంద్రారెడ్డి వర్చువల్ ద్వారా హాజరయ్యారు.

మిగతా 7లో...



దరఖాస్తులను పరిష్కరించండి

- సీసీ రోడ్ల పనులన్నీ డిసెంబరు 31లోపు పూర్తి చేయాలి
- సాలిడ్ వెస్ట్ మేనేజ్‌మెంట్ షెడ్స్ ఆపరేషన్‌లోకి రావాలి
- కలెక్టర్ పి. రంజిత్ బాషా

కర్నూలు కలెక్టరేట్, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): రీ సర్వేకు సంబంధించి గ్రామ సభల్లో వచ్చిన దరఖాస్తులను నాణ్యతతో పరిష్కరించాలని కలెక్టర్ పి. రంజిత్ బాషా రెవెన్యూ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో కర్నూలు డివిజన్ స్థాయి సమీక్ష నిర్వహించారు. రెవెన్యూ, వ్యవసాయం, ఉద్యాన, మైక్రోఫ్లై ఇరిగేషన్, ఆర్‌అండ్‌బీ, పంచాయతీరాజ్, సంక్షేమం, ఉపాధి హామీ, విద్య తదితర శాఖలకు సంబంధించిన మండల స్థాయి అధికారులతో కలెక్టర్ లోతుగా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రీవెన్స్‌లో 80 శాతం సమస్యలు భూసమస్యలే వచ్చాయని, అందులో కూడా 80 శాతం రీ సర్వే జరిగిన గ్రామాల నుంచి అర్జీలు వచ్చాయని పేర్కొన్నారు. గ్రామసభల్లో ఇతర జిల్లాలో పోలిస్తే మన జిల్లాలో ఎక్కువ ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. క్షేత్ర స్థాయికి వెళ్లి సర్వే నిర్వహించాలని, సర్వేను నియమ నిబంధనల ప్రకారం, చట్ట ప్రకారం ఎక్కడా తప్పులు లేకుండా నిర్వహించాలని ఆదేశించారు. ప్రతి గ్రామంలో తాగునీటి ట్యాంకుల క్లీనింగ్, క్లోరినేషన్, మురికి కాలువలు క్లీనింగ్ పనులను పంచాయతీ సెక్రటరీలతో రోజూ సమీక్ష చేయాలని, ఎస్‌డబ్ల్యూపీసీ షెడ్లను డిసెంబరు 31లోపు పూర్తి చేసి నిర్వహణలోకి తీసుకురావాలని డీపీవోను ఆదేశించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా.బి. నవ్య, డీఆర్వో సి. వెంకట నారాయణమ్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చిరంజీవి, కర్నూలు ఆర్డీవో సందీప్ కుమార్, జడ్పీ సీఈవో నాసరరెడ్డి పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ పి. రంజిత్ బాషా

SHRIRAM Finance

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్ ప్లాట్ నెం 14A, సౌత్ ఫేజ్,ఇండస్ట్రియల్ ఎస్టేట్ గిండి,చెన్నై-600032.
నిర్వాహక కార్యాలయం: 6వ అంతస్తు(లెవల్2),భవనం సంఖ్య 02,కౌరం క్యూ పార్క్, జనరల్4/1,TTC, థానే బేలాపూర్ రోడ్,మన్పేలి,నవీ ముంబై-400710.

గోల్డ్ వేలం మరియు ఇన్విటేషన్ నోటీసు

ఈ క్రింద పేర్కొన్న రుణగ్రహీతలు గోల్డ్ ఆభరణాలు హామీపై శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (SFL) నుండి పొందిన రుణముల యొక్క బకాయిలను తిరిగి చెల్లించవలసినదిగా నోటీసులు పంపడం జరిగినది. కానీ వారు తమ బకాయిలను తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారు. ఈ హామీ పెట్టిన బంగారం ఆభరణాల యొక్క వేలంపాటను మేము వేలం వేస్తాము. ఈ వేలములో రుణపేపీకి రావలసిన సొమ్ము కన్నా ఎక్కువ సొమ్ము వచ్చిన యెడల ఆ మొత్తాన్ని రుణగ్రహీతకు చెల్లించటం జరుగుతుంది. తక్కువ వచ్చిన యెడల ఆ మొత్తాన్ని రుణగ్రహీత నుండి చట్టపరమైన చర్యల ద్వారా వసూలు చేయడం జరుగుతుంది. SFL ఈ క్రింది ఖాతాలలో వేటినైనా వేలం నుండి తొలగించటానికి మరియు ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం తేదీని మార్చడానికి అధికారం కలిగి ఉంటుంది.

వేలం వేయు తేది: 22.11.2024 వేలం వేయు చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, డి.నం. 40-384, ఫ్లాట్ నం. 28-36, 2 వ అంతస్తు, యూకాన్ ప్లాజా, పార్క్ రోడ్,కర్నూలు-518001.

లోన్ ఎకౌంట్ నం	ఖాతాదారు పేరు	లోన్ ఎకౌంట్ నం	ఖాతాదారు పేరు
KURN2PJ2405180001	GIRI SAI MEDARI	KURN4PJ2405220002	SUDHA UDAY SHANKAR
KURN2PJ2405170003	VARA PRASADA REDDY	KURN4PJ2405220001	BESTHA NARESH
KURN2PJ2405240001	VARA PRASADA REDDY	KURN4PJ2405280002	MIDDE ANAND BABU
KURN2PJ2405110003	GADDA RAMUDU	KURN4PJ2405240001	SUDHA NAGESWARA RAO
KURN2PJ2405060001	SUNKOJU RAJENDRA	KURN4PJ2405300003	DUDEKULA MOULALI
KURN2PJ2405140003	MASAPOUG RADHA	KURN4PJ2405040002	SYED HABEEBBASHA
KURN2PJ2405110005	BOYA SHIVASHANKAR	YEMNRPJ2405250003	CHAKALI CHINNA VEERESH
KURN2PJ2405110002	T MOHAN BABU	YEMNRPJ2405020005	MANAGALI JAGADISH
KURN4PJ2405110007	SYED HABEEBBASHA		

వేలం సమయం: 11.00 AM మరింత సమాచారం కోసం, నిబంధనలు, షరతులు మరియు వేలంలో పాల్గొనడానికి రిజిస్టర్ చేసుకోవటానికి, ఆసక్తిగల కొనుగోలుదారుడు శ్రీ బి. ప్రదీప్ కుమార్‌ను సంప్రదించవచ్చు. సమయాభావముతో వేలము ఆ రోజు పూర్తి కాని యెడల మరుసటిరోజు అదే నియమ నిబంధనలకు లోబడి వేలము నిర్వహించబడును. కస్టమర్ మరణించినట్లయితే, వేలంకు సంబంధించిన అన్ని షరతులు అతని/ఆమె చట్టపరమైన వారసులకు వర్తిస్తాయి.
తేది: 12.11.2024
స్థలం:కర్నూలు
సం/- అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

వేలం వేయు తేది: 21.11.2024 వేలం వేయు చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, డి.నం. 1-53-872, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పైఅంతస్తు,ప్రభుత్వఏరియా హాస్పిటల్ రోడ్,ఆదోని,కర్నూల్ జిల్లా-518301.

లోన్ ఎకౌంట్ నం	ఖాతాదారు పేరు	లోన్ ఎకౌంట్ నం	ఖాతాదారు పేరు
ADONIPJ2405270002	ALAVOLLA RAJASEKHAR	ADONIPJ2405210003	M JAFAR SADIK

వేలం సమయం: 11.00 AM మరింత సమాచారం కోసం, నిబంధనలు, షరతులు మరియు వేలంలో పాల్గొనడానికి రిజిస్టర్ చేసుకోవటానికి, ఆసక్తిగల కొనుగోలుదారుడు శ్రీ బి. ప్రదీప్ కుమార్‌ను సంప్రదించవచ్చు. సమయాభావముతో వేలము ఆ రోజు పూర్తి కాని యెడల మరుసటిరోజు అదే నియమ నిబంధనలకు లోబడి వేలము నిర్వహించబడును. కస్టమర్ మరణించినట్లయితే, వేలంకు సంబంధించిన అన్ని షరతులు అతని/ఆమె చట్టపరమైన వారసులకు వర్తిస్తాయి.
తేది: 12.11.2024
స్థలం:కర్నూలు
సం/- అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

వ్యవసాయం


అరటి తోటను పరిశీలిస్తున్న పరదేశి మహేష్

జోన్ పట్టణానికి చెందిన సివిల్ ఇంజనీర్ పరదేశీ మహేష్ రైతులకు సలహాలు, సూచనలు ఇస్తూ డోన్ నియోజకవర్గ ప్రాంతంలో ప్రత్యేక గుర్తింపు పొందారు. పట్టణంలోని కొత్తపేటలో నివాసం ఉంటున్న పరదేశీ మహేష్ 2000 సంవత్సరంలోనే సివిల్ ఇంజనీర్ పూర్తి చేశాడు. ఇంజనీర్‌గా ఉద్యోగం చేయాలన్న ఆలోచన పక్కన పెట్టి చిన్నప్పటి నుంచే వ్యవసాయంపై మక్కువతో మహేష్ అందులో అడుగు పెట్టారు. మొదట డోన్ సమీపంలో తన పొలంలో కూరగాయలను సాగు చేశారు. ఆ తర్వాత రుద్రవరం మండలంలోని అలుమూరు గ్రామంలో రైతుల నుంచి పొలం కౌలుకు తీసుకుని పసుపు, వేరుశనగ, మిర్చి తదితర పంటలను సాగు చేశారు. ఆ తర్వాత క్రిష్ణగిరి మండలంలోని కోయిలకొండలో అల్లం, కందితో పాటు అరటి, బొప్పాయి, కలింగడ పండ్ల తోటలను సాగు చేశారు. సేంద్రియ ఎరువులతో తక్కువ పెట్టుబడులతో ఎక్కువ దిగుబడులు సాధించారు. ఆ తర్వాత డోన్ ప్రాంతంలోని కొచ్చెర్వు, మెట్టుపల్లి, జలదుర్గం గ్రామాల్లో రైతుల భాగస్వామ్యంతో అరటి, బొప్పాయి పండ్ల తోటలను సాగు చేశారు. వెల్దుర్తి మండలంలోని బోయినపల్లెలో ఎనిమిది ఎకరాల్లో అరటి తోటను సాగు చేస్తున్నారు. ప్రస్తుతం సెమీ ఆర్గానిక్ విధానంలో పంటలను సాగు చేస్తున్నారు.





అరటితో అద్భుతాలు

డోన్, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి):

ఆయన చదివింది సివిల్ ఇంజనీర్.. ఉన్నత విద్య అభ్యసించి చినప్పటికీ రైతుబిడ్డగా మారిపోయారు. వ్యవసాయంపై ఇష్టంతో ఆ రంగాన్ని ఎంచుకున్నారు. అరటి సాగులో భళా అనిపిస్తున్నారు. సెమీ ఆర్గానిక్ ఎరువులతో అరటి తోటలను సాగు చేస్తూ మంచి దిగుబడులు సాధిస్తున్నారు. అరటిపై పరిశోధన చేస్తూనే వినూత్న ఆలోచనలతో ఉప ఉత్పత్తులు సాధిస్తూ అందరినీ ఆకర్షిస్తున్నారు. ఎంతో మంది రైతులకు స్ఫూర్తిగా నిలుస్తున్నారు.

- కొట్టేసిన మొద్దులతో నారా, జ్యూస్ తయారీ
- కాయలతో పొడి ఉప ఉత్పత్తులు
- తోటల సాగులో స్ఫూర్తిగా సివిల్ ఇంజనీర్
- జాతీయ స్థాయిలో ఉత్తమ అవార్డు
- రైతు శ్రేయోభిలాషిగా పరదేశీ మహేష్

● అరటి మొద్దులతో ఉప ఉత్పత్తులు

ఎప్పటికప్పుడు వినూత్న ఆలోచనలతో పరదేశీ మహేష్ అరటి తోటలపై పరిశోధన చేస్తున్నారు. అరటి తోటల్లో చెట్లను కొట్టేసి, మిగిలిన అరటి మొద్దులతో ఉప ఉత్పత్తులను తయారు చేస్తున్నారు. రైతుల నుంచి కొనుగోలు చేసి తీసుకున్న అరటి మొద్దుల ద్వారా అరటి నారాను బయటకు తీస్తున్నారు. ఈ నార ఉత్పత్తులను బట్టల తయారీ కంపెనీలకు మార్కెటింగ్ చేస్తున్నారు. అరటి మొద్దుల మధ్యలో ఉండే సెంటర్ పోర్ స్టెమ్ నుంచి జ్యూస్‌ను బయటకు తీస్తున్నారు. ఈ జ్యూస్‌ను కిడ్నీలో రాళ్లను కరిగించే మెడిసిన్స్‌కు వినియోగిస్తున్నట్లు పరిశోధనలో తేలింది. అంతే గాక అరటి మొద్దుల వేస్టేజీని కంపోస్టుగా మార్చి సేంద్రియ ఎరువుగా వినియోగిస్తున్నారు. అదేవిధంగా అరటి కాయలతో పొడి చేసి వాటి ఉత్పత్తులను మార్కెటింగ్ చేస్తున్నారు. పిల్లలకు తినిపించే సెరిలాక్ పౌష్టికాహారంలో ఈ పొడిని వినియోగిస్తున్నారు. ఇలా అరటి మొద్దులు, కాయల నుంచి ఉప ఉత్పత్తులు సాధిస్తూ ఎంతో మందికి ఆదర్శంగా నిలుస్తున్నారు. డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డి సహకారంతో అరటి తోటల నుంచి సాధిస్తున్న ఉప ఉత్పత్తులతో మరిన్ని అరటి పరిశ్రమలు ఏర్పాటు చేసేలా పరదేశి మహేష్ ప్రణాళికలు రూపొందించుకున్నారు. త్వరలోనే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును కలిసి అరటి ఉప ఉత్పత్తుల పరిశ్రమల గురించి వివరించనున్నట్లు పరదేశీ మహేష్ తెలిపారు.


అరటి మొద్దుల నుంచి తీసిన నార

● రైతు శ్రేయోభిలాషిగా:

డోన్ నియోజకవర్గ ప్రాంతంలో పరదేశి మహేష్ రైతు శ్రేయోభిలాషిగా గుర్తింపు పొందారు. పొలాల దగ్గరకు నేరుగా వెళ్లి రైతులకు సలహాలు, సూచనలు ఇస్తున్నారు. సేంద్రియ ఎరువుల వాడకంపై అవగాహన కల్పిస్తున్నారు. తక్కువ పెట్టుబడులతో అధిక దిగుబడులు ఎలా సాధించాలన్న దానిపై రైతులకు వివరిస్తున్నారు. డోన్ నియోజకవర్గ ప్రాంతంలో ఉద్యాన పంటలను ఎక్కువగా సాగు చేసేందుకు కృషి చేస్తున్నారు. కరోనా సమయంలోనూ రైతుల నుంచి పండ్లు, కూరగాయలను కొనుగోలు చేసి రూ.100కే ఐదు రకాల పండ్లను, కూరగా యలు పంపిణీ చేశారు. పోలీసు, పారిశుధ్య కార్మికుల కుటుంబాలకు ఉచితంగా పండ్లు, కూరగాయల కిట్లను అందజేశారు. గత పాతికేళ్లుగా పరదేశి మహేష్ రైతులకు తన వంతు సేవలు అందిస్తూ రైతు బిడ్డగా పేరు సంపాదించుకున్నారు.

● జాతీయ స్థాయిలో ఉత్తమ అరటి రైతు అవార్డు

డోన్ ప్రాంతంలో అరటి తోటల సాగులో ప్రత్యేక గుర్తింపు పొందిన పరదేశి మహేష్ జాతీయ స్థాయిలో ఉత్తమ అరటి రైతు అవార్డు పొందారు. వివిధ ప్రాంతాలకు వెళ్లి అరటిపై పరదేశి మహేష్ పరిశోధనలు చేస్తూనే ఉన్నారు. ఈ క్రమంలో నేషనల్ రీసెర్చ్ పార్క్ బనానా సంస్థ ఏడు రాష్ట్రాల నుంచి 20 మందిని ఎంపిక చేసింది. అందులో మహేష్ జాతీయ స్థాయిలో ఉత్తమ అరటి రైతుతో పాటు ఎంటర్‌ట్రైనర్ అవార్డుకు ఎంపిక య్యారు. మూడు నెలల క్రితం తమిళనాడులోని తిరుచురాపల్లిలో జాతీయ స్థాయి శిక్షణ కార్యక్రమంలో అరటి ఉత్తమ రైతు అవార్డును మహేష్ అందుకున్నారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం అరటి జాతీయ పరిశోధన సంస్థ నుంచి ఇచ్చే రూ.5 లక్షల ప్రోత్సాహక రివార్డుకు మహేష్ ఎంపికయ్యారు. ఇలా అరటి తోటల సాగులో పరదేశీ మహేష్ మంచి ఫలితాలు సాధిస్తూ స్ఫూర్తిగా నిలుస్తున్నారు.


జాతీయ స్థాయి ఉత్తమ అరటి రైతు అవార్డు అందుకుంటున్న పరదేశీ మహేష్

● అరటి పరిశ్రమలు తీసుకు రావాలన్నదే లక్ష్యం

డోన్ ప్రాంతంలో అరటి పరిశ్రమలు తీసుకు రావాలన్నదే తన లక్ష్యం. ఎన్నికల ప్రచార సమయంలో డోన్‌కు చంద్రబాబు నాయుడు వచ్చిన సమయంలో కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి ద్వారా అరటి తోటల పరిశోధన గురించి వివరించాను. అరటి ద్వారా ఉప ఉత్పత్తులు సాధిస్తున్న అంశాలపై తెలియజేశాను. ఈ ప్రాంత రైతులకు అరటి పరిశ్రమలు తీసుకురావాలన్నదే నా లక్ష్యం. అరటి ఉప ఉత్పత్తులతో వందల మంది మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించే అవకాశం ఉంటుంది.

- పరదేశి మహేష్

ర్యాగింగ్‌కు దూరంగా ఉండాలి

● ఆర్‌యూ ఇన్‌చార్జి వీసీ

కర్నూలు అర్బన్, నవంబరు 12(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు ర్యాగింగ్ లాంటి అనవసర విషయాల్లో తల దూర్చి జీవితాలను పాడుచేసుకోవద్దని ఇన్‌చార్జి ఉపకులపతి, ప్రొఫెసర్ ఎన్‌టీకే నాయక్ అన్నారు. మంగళవారం రాయలసీమ యూనివర్సిటీలోని సెనేట్ హాలులో ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో ర్యాగింగ్ వ్యతిరేక అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్యాంపస్‌లో సీనియర్లు జూనియర్ విద్యార్థులతో స్నేహ భావంతో మెలగాలని సూచించారు. జూనియర్ విద్యార్థులను ఇబ్బందులు పెట్టాలని చూస్తే కఠిన చర్యలు తీసుకోవలసి వస్తుందని హెచ్చరించారు. డీఎస్పీ బాబు ప్రసాద్ మాట్లాడుతూ విద్యాసంస్థల్లో ర్యాగింగ్ ఉండకూడదని ఎస్పీ బిందు మాధవ్ ఆదేశించారని అన్నారు. ర్యాగింగ్ నిరోధక చట్టంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. రిజిస్ట్రార్ బోయ విజయకుమార్ నాయుడు మాట్లాడుతూ ర్యాగింగ్ నివారణకు వర్శిటీలో చేపడుతున్న చర్యలను తెలిపారు. ఈ సమావేశంలో ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ పి. నాగరాజు, ప్రొఫెసర్ భరత్, వెంకటరత్నం, విజయుడు, నాగచంద్రుడు, విద్యార్థులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఇన్‌చార్జీ వీసీ

ఉత్తమ అధ్యాపకురాలిగా సౌజన్య

సీఎం చేతుల మీదుగా అవార్డు

డోన్, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా సౌజన్య ఉత్తమ జూనియర్ లెక్చరర్ అవార్డును అందుకున్నారు. డోన్ డీఎస్పీ శ్రీనివాసులు సతీమణి సౌజన్య కర్నూలు నగరంలోని బీ.క్యాంపు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎకనామిక్స్ లెక్చరర్‌గా పని చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఉత్తమ టీచర్స్ అవార్డుల్లో ఇంటర్మీడియట్ విభాగం కింద సౌజన్య రాష్ట్ర స్థాయిలో ఉత్తమ లెక్చరర్‌గా ఎంపికయ్యారు. జాతీయ విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం విజయవాడలో జరిగిన అవార్డుల ప్రదానోత్సవం కార్యక్రమంలో సీఎం చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ చేతుల మీదుగా సౌజన్య ఉత్తమ లెక్చరర్ పురస్కారాన్ని అందుకున్నారు.


సీఎం చంద్రబాబు చేతుల మీదుగా ఉత్తమ లెక్చరర్ అవార్డు అందుకుంటున్న సౌజన్య

కష్టాల క్లస్టర్

(5వ పేజీ తరువాయి)

దేశంలో వివిధ విశ్వవిద్యాలయాల్లో రద్దీని తగ్గించడానికి కేంద్ర ప్రభుత్వం 'క్లస్టర్ యూనివర్సిటీ'లు ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. అందులో భాగంగా కేంద్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ (ఎంహెచ్‌ఆర్‌డీ) రాష్ట్రీయ ఉచ్చతర్ శిక్షా అభియాన్ (రూసా) పథకం కింద కర్నూలుకు క్లస్టర్ యూనివర్సిటీని మంజూరు చేసింది. 2015 డిసెంబరు 1న న్యూఢిల్లీలో జరిగిన 'ప్రాజెక్ట్ అప్రూవల్ బోర్డు' సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. దక్షిణ భారతదేశంలోనే తొలి క్లస్టర్ విశ్వవిద్యాలయం ఇది. కర్నూలు నగరంలోని సిల్వర్ జూబ్లీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కేవీఆర్ మహిళా ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ప్రభుత్వ మెన్స్ డిగ్రీ కళాశాలను ఈ క్లస్టర్ విశ్వవిద్యాలయం పరిధిలోకి తీసుకొచ్చారు. 2016-17లో అప్పటి సీఎం చంద్రబాబు శంకుస్థాపన చేశారు. డిగ్రీ కళాశాలలు నిర్మాణం కోసం రూసా కింద రూ.55 కోట్లు మంజూరు చేయాలని కేంద్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖకు ప్రతిపాదనలు పంపారు. 2019లో నిధులు మంజూరయ్యాయి. అయితే ఆ ఏడాది జరిగిన ఎన్నికల్లో టీడీపీ ప్రభుత్వం ఓడిపోవడం.. వైసీపీ విజయం సాధించి ప్రభుత్వం ఏర్పాటు చేసింది. 'ఏపీ క్లస్టర్ యూనివర్సిటీ యాక్ట్-2020'ను తీసుకొచ్చారు. వర్సిటీ ఏర్పడినా డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాళ్ల సహకారం లేకపోవడం, వైసీపీ ప్రభుత్వంలో మంత్రులు వారికే వత్తాసు పలకడంతో రెండేళ్లు అలంకార ప్రాయంగా మిగిలింది. డిగ్రీ కళాశాలలు చేపట్టిన అడ్మిషన్లలో అవకతవకలు జరగడంతో ఎట్టకేలకు మూడేళ్ల తరువాత 2023-24 విద్యా సంవత్సరం నుంచి క్లస్టర్ వర్సిటీ పర్యవేక్షణలో యూజీ, పీజీ అడ్మిషన్లు చేస్తున్నారు. ప్రస్తుతం మూడు డిగ్రీ కళాశాల పరిధిలో మూడేళ్ల యూజీ (డిగ్రీ)లో వివిధ కోర్సుల్లో 2,796 మంది, రెండేళ్ల పోస్టు గ్రాడ్యుయేట్ (పీజీ)లో 93 మంది విద్యార్థులు చదువుతున్నారు. బోధన, బోధనేతర సిబ్బంది 238 మంది పని చేస్తున్నారు.

● అసంపూర్తిగా భవన నిర్మాణాలు

కర్నూలు నగర శివారులో జగన్నాథగట్టుపై క్లస్టర్ యూనివర్సిటీ కోసం 50.5 ఎకరాలు కేటాయించారు. అకడమిక్ అడ్మినిస్ట్రేషన్ బ్లాక్, బాలుర, బాలికల వసతి గృహాలు (హాస్టల్), జనరల్ ఫెసిలిటీస్ భవనం (లైబ్రరీ, ల్యాబ్, రీసెర్చ్ సెంటర్, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్, ఇంక్యూబేషన్ సెంటర్) నిర్మాణాల కోసం రూ.80 కోట్లు మంజూరు చేశారు. అయితే పనులు జాప్యం కావడంతో నిర్మాణ అంచనా వ్యయం రూ.139 కోట్లకు చేరింది. ఏపీఈడబ్ల్యూఐడీసీ ఇంజనీర్ల పర్యవేక్షణలో పనులు చేపట్టారు. హైదరాబాద్ కేంద్రంగా పని చేస్తున్న సింగపూర్ సంస్థ ఆకార్ ప్లానర్ సంస్థ భవన నిర్మాణాల కోసం ప్లానింగ్ డిజైన్ (ఆర్కిటెక్చర్) ఇచ్చారు. డిజైన్ కోసమే రూ.65 లక్షలు ఖర్చు చేశారు. హైదరాబాద్‌కు చెందిన దక్కన్ కన్‌స్ట్రక్షన్ నిర్మాణ సంస్థ వర్సిటీ భవన నిర్మాణాలకు సంబంధించి కాంట్రాక్ట్ దక్కించుకొని పనులు మొదలు పెట్టింది. స్కిల్ డెవలప్‌మెంట్ ఫండ్ దాదాపు రూ.46 కోట్లు ఖర్చు చేశారు. గత వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల ఎక్కడి పనులు అక్కడే ఆగిపోయాయి. టీడీపీ కూటమి ప్రభుత్వం వచ్చాక ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌లో నిధులు కేటాయించినా పనులు మాత్రం మొదలు పెట్టలేదు. గత వైసీపీ ప్రభుత్వంలో వెలుగు చూసిన అక్రమాలే ఇందుకు కారణమని తెలుస్తోంది.

● బిల్లుల చెల్లింపులో నిబంధనలకు తూట్లు

క్లస్టర్ వర్సిటీ నిర్మాణం కోసం మంజూరు చేసిన నిధులు వర్సిటీ రిజిస్ట్రార్ ఖాతా (అకౌంట్)లో ప్రభుత్వం జమ చేస్తుంది. కాంట్రాక్టర్ ఒప్పందం ప్రకారం ఏ మేరకు పనులు చేశారు..? చేసిన పనులు కొలతలు.. చేసిన ఖర్చుల వివరాలతో ఏపీఈడబ్ల్యూఐడీసీ ఇంజనీర్లు నిబంధనల ప్రకారం ఎం-బుక్ రికార్డు చేయాలి. వర్సిటీ రిజిస్ట్రార్ పరిశీలించి అప్రూవల్ ఇవ్వడమే కాకుండా సీఎఫ్‌ఎంఎస్ పోర్టల్‌లో మ్యాపింగ్ చేసి అప్‌లోడ్ చేయాలి. ఆ తరువాతే కాంట్రాక్టర్ ఖాతాలకు బిల్లులు జమ అవుతాయి. అయితే గత వైసీపీ ప్రభుత్వంలో నంబరు-2గా చెప్పుకున్న ఉమ్మడి జిల్లాకు చెందిన ఓ మంత్రి అండతో ఇష్టారాజ్యంగా బిల్లులు చెల్లింపులు చేసినట్లు సమాచారం. రిజిస్ట్రార్‌కు ఏ మాత్రం సంబంధం లేకుండా ఉన్నత విద్యా శాఖ కీలక అధికారుల సలహాతో ఆర్థిక శాఖ కార్యాయలంలోనే మ్యాపింగ్ చేసి ఏపీఈడబ్ల్యూఐడీసీ ఖాతాకు నిధులు జమ చేశారు. అక్కడి నుంచి దాదాపు రూ.36 కోట్లు కాంట్రాక్టర్ ఖాతాకు జమ చేసినట్లు సమాచారం. కీలకమైన యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఖాతాలో ఉన్న డబ్బును ఆయనకు తెలియకుండా ఆర్థిక శాఖ అధికారులు మరో ఖాతాకు మళ్లించడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీని వెనుక ఆనాటి ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి పాత్ర ఉందనే ఆరోపణలు ఉన్నాయి. అక్రమంగా నిధులు మళ్లింపుపై యూనివర్సిటీ అధికారులు ఆనాడే రాష్ట్ర గవర్నర్‌తో పాటు విద్యా శాఖ, ఆర్థిక శాఖల ప్రిన్సిపల్ సెక్రెటరీలు, సీఎంఓ కార్యాలయానికి ఫిర్యాదు చేశారు. దీంతో ఆనాడే పనులు ఆపేశారు. గత వైసీపీ పాలకులు చేసిన పాపాలు.. విద్యార్థులను శాపాలై వెంటాడుతున్నాయి. రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ జోక్యం చేసుకొని వైసీపీ ప్రభుత్వంలో నిబంధనలకు విరుద్ధంగా నిధులు ఖాతాలు మళ్లించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు అసంపూర్తిగా ఆగిపోయిన పనులకు మోక్షం కల్పించాలని విద్యార్థి సంఘాల నాయకులు కోరుతున్నారు.


జగన్నాథగట్టుపై అసంపూర్తిగా క్లస్టర్ యూనివర్సిటీ భవనాలు

ఇంటర్ పరీక్ష ఫీజు గడువు పెంపు

కర్నూలు ఎడ్యుకేషన్, నవంబరు 12(ఆంధ్రజ్యోతి): ఇంటర్ పరీక్ష ఫీజు చెల్లించే గడువు తేదీ పొడిగించినట్లు ఆర్‌ఐఓ గురువయ్య శెట్టి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మార్చిలో జరిగే ఇంటర్ పబ్లిక్ పరీక్షలకు విద్యార్థులు నవంబరు 21వ తేది వరకు ఆలస్యం రుసుం లేకుండా ఫీజు చెల్లించవచ్చునన్నారు. రూ. 1000 అపరాధ రుసుముతో డిసెంబరు 5వ తేది వరకు చెల్లించవచ్చునని ఆయన పేర్కొన్నారు. మరోసారి గడువు పెంచే ఆస్కారం లేదని ఆయన విజ్ఞప్తి చేశారు.

సిరులు కురిపిస్తున్న పొగాకు

- ఓర్వకల్లులో పెరిగిన సాగు విస్తీర్ణం
- గిట్టుబాటు ధరే కారణం

ఓర్వకల్లు, నవంబరు 12(ఆంధ్రజ్యోతి): పొగాకు పంట సిరులు కురిపిస్తుంది. గత ఏడాది కంటే ఈ ఏడాది అధిక విస్తీర్ణంలో పంట సాగు చేశారు. దిగుబడి కూడా ఆశాజనకంగా వస్తుందని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గత ఏడాది పొగాకు పంటకు గిట్టు బాటు ఉండటంతో రైతులు ఈ ఏడాది పొగాకు పంటను అధిక విస్తీర్ణంలో సాగు చేశారు. గత మూడే ళ్లుగా మండలంలో పత్తి పంట విస్తీర్ణం రైతులు అధికం గా సాగు చేసేవారు. అయితే.. ఈ ఏడాది పత్తి పంట విస్తీర్ణం తగ్గగా.. పొగాకు అధిక విస్తీర్ణంలో సాగు చేశారు. అయితే గత పదేళ్ల క్రితం మండలంలో పొద్దు తిరుగుడు పంట భారీ విస్తీర్ణంలో సాగు చేసేవారు. అయితే.. ఆ పంట కనుమరుగైంది. పొగాకు పంట మండలంలోని హుశేనాపురం, గుట్ట పాడు, ఓర్వకల్లు, కన్నమడకల, పూడిచెర్ల, శకునాల, తిప్పా యపల్లె తదితర గ్రామాల్లో ఈ ఏడాది సుమారు 10,350 ఎకరాల్లో పొగాకు కేఎఫ్‌సీ రకం పంటను సాగు చేశారు. అయితే గత ఏడాది ఎకరాకు 8 నుంచి 9 క్వింటాళ్ల దిగుబడి వచ్చింది. క్వింటం ధర రూ.14 వేల నుంచి రూ.15వేలు ధర విక్రయించారు. ఈ ఏడాది వర్షాలు బాగా పడటంతో ఎకరాకు 9 నుంచి 10 క్విం టాళ్ల దిగుబడి వస్తుందని.. అయితే క్వింటం ధర రూ.12వేల నుంచి రూ.17వేల వరకు వస్తే బాగుంటుం దని రైతులు అంటున్నారు.

20 ఎకరాల్లో పొగాకు పంట సాగు చేశా



ఈ ఏడాది వర్షాలు బాగా పడటంతో 20 ఎకరాల్లో పొగాకు పంటను సాగు చేశా. 20 ఎకరాలు గుత్తగా రూ.4 లక్షలు చెల్లించాం. పంటపై పెట్టుబడి రూ.8 లక్షలు పెట్టాను. దిగుబడి బాగా వచ్చే అవకాశం ఉంది. ఎకరాకు రూ.30వేలు పెట్టుబడి పెట్టాను. క్వింటం ధర రూ.17వేలు నిర్ణయిస్తే బాగుంటుంది

- మధుసూదన్, రైతు, హుశేనాపురం



ఉచిత డీఎస్సీ శిక్షణకు దరఖాస్తులు

కర్నూలు ఎడ్యుకేషన్, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ సంచాలకుల ఆదేశాల మేరకు మెగా డీఎస్సీ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు ఉచిత డీఎస్సీ శిక్షణ కోసం దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ వెంకటలక్ష్మమ్మ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కర్నూలు జిల్లాలో టీటీసీ, బీఈడీ, ఏపీటెట్‌లో అర్హత సాధించిన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, ఈడబ్ల్యూఎస్/ ఈబీసీ అభ్యర్థులు అర్హులు అని తెలిపారు. ఈ అభ్యర్థులు తమ దరఖాస్తులను ఏపీ స్టడీ సర్కిల్ కార్యాలయంలో స్వయంగా వచ్చి తమ బయోడేటాతో పాటు రెండు ఫొటోలు, స్టడీ, టెట్, కుల, ఆదాయం ధృవీకరణ పత్రాలు, బ్యాంక్ పాస్ బుక్, ఆధార్ కార్డు పాన్‌కార్డు జిరాక్స్ ప్రతులను దరఖాస్తుకు జతపరిచి 15వ తేదీ లోపు సమర్పించాలన్నారు. అభ్యర్థుల ఎంపిక టెట్ మెరిట్ ప్రాతిపదికన జరుగుతుందన్నారు. వివరాలకు కర్నూలు అబ్బాస్ నగర్‌లోని బీసీ స్టడీ సర్కిల్‌లో కార్యాలయంలో గాని, 08518-236076 నెంబరులోగాని సంప్రదించాలన్నారు.

ఇసుక రీచ్ కోసం పరిశీలన

హొళగుంద, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): హొళగుంద మండలంలోని ముద్దటమాగి, మార్లమాడికి గ్రామం వద్ద ప్రవహిస్తున్న వేదవతి నదిలో ఇసుక రీచ్ కోసం రెవెన్యూ, మైనింగ్, ఇరిగేషన్, ఆర్‌డబ్ల్యూస్ అధికారులు మంగళవారం నదిని పరిశీలించారు. ఇసుక రీచ్‌లు ఏర్పాటుకు సాధ్యాసాధ్యాలపై వివరాలను సేకరించారు. మార్లమాడికి వద్ద రీచ్ ఏర్పాటు చేయడానికి అనువుగా లేదని గుర్తించినట్లు తెలిసింది. దీనిపై ఉన్నతాధికారులకు నివేదికలు పంపనున్నట్లు సమాచారం. ఈ కార్యక్రమంలో మైన్స్ ఏడీ రవిచంద్రన్, తహసీల్దార్ సతీష్, డిప్యూటీ తహసీల్దార్ నిజాముద్దీన్ పాల్గొన్నారు.

కష్టపడిన వారికి న్యాయం జరుగుతుంది

టీడీపీ జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి



సోమిశెట్టిని సన్మానిస్తున్న తిక్కారెడ్డి

కర్నూలు అర్బన్, నవంబరు 12(ఆంధ్రజ్యోతి): కష్టపడిన వారందరికీ న్యాయం జరుగుతుందని టీడీపీ జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా పార్టీ కార్యాలయంలో కుడా చైర్మన్‌గా ఎంపికైన సోమిశెట్టి వెంకటేశ్వర్లును సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ఐదేళ్ల రాక్షస క్రీడలో భయపడకుండా పార్టీ కోసం సేవలందించిన సోమిశెట్టి పని తీరుకు న్యాయం జరిగిందన్నారు. అలాగే కురుబ సామాజిక వర్గానికి చెందిన ఎం.దేవేంద్రప్ప, కపట్రాళ్ల బొజ్జమ్మకు పదవులు ఇచ్చి బీసీలకు ప్రాధాన్యం ఇచ్చిందని తెలిపారు. రాజకీయంగా ఎదుర్కోలేకనే మంత్రి టీజీ భరత్‌పై వైసీపీ నాయకులు బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. సోమిశెట్టి మాట్లాడుతూ కష్టపడ్డ ప్రతి ఒక్కరికీ న్యాయం జరగాలని కోరుకుంటున్నానని అన్నారు. ఆర్యవైశ్య సామాజిక వర్గం చేసిన సేవలను చంద్రబాబు గుర్తించి తనకు రెండోసారి కూడా చైర్మన్ బాధ్యతలు ఇచ్చారని పేర్కొన్నారు. సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి కాసాని మహేష్ గౌడ్, ఆకెపోగు ప్రభాకర్, పి.రాజు, షేక్షావలి, డి జేమ్స్, మల్లెల పుల్లారెడ్డి పాల్గొన్నారు.

పథకాన్ని ఉపయోగించుకోవాలి

విద్యుత్ శాఖ ఎస్ఈ ఎం.ఉమాపతి



ప్రైవేట్ ఎలక్ట్రీషియన్లకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఈ ఎం.ఉమాపతి

కల్లూరు, నవంబరు 12(ఆంధ్రజ్యోతి): ప్రైవేట్ ఎలక్ట్రీషియన్లు ఊర్జావీర్ ఎఫీషియన్సీ వారియర్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కర్నూలు ఆపరేషన్ సర్కిల్ ఎస్ఈ ఎం.ఉమాపతి పిలుపునిచ్చారు. మంగళవారం నగరంలోని విద్యుత్ భవన్‌లో ఎస్ఈ ఆధ్వర్యంలో ఎలక్ట్రీషియన్లకు శిక్షణ రిజిస్ట్రేషన్ ప్రక్రియ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలోని 1.2 లక్షల ప్రైవేట్ ఎలక్ట్రీషియన్లకు శుభవార్త చెప్పిందని, అర్హులందరూ ఉపయోగించుకోవాలని న్నారు. కేంద్రంతో కలిసి ఏపీ ఈ పథకాన్ని ముందుకు తీసుకెళుతుందని, వారికి అవగాహన కల్పించి రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభించినట్లు స్పష్టం చేశారు. కార్యక్రమంలో విద్యుత్ తనిఖీ అధికారి అజయ బాబు, నోడల్ అధికారి యామిని, ఎనర్జీ ఎఫీషియన్సీ సర్వీస్ లిమిటెడ్ జిల్లా కోఆర్డినేటర్ జగదీష్‌కుమార్, పుల్లారెడ్డి పాల్గొన్నారు.

మెడికల్ సర్టిఫికెట్ల బోర్డు మార్పు

కర్నూలు హాస్పిటల్, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలోని మెడికల్ సర్టిఫికెట్ల బోర్డును ధన్వంతరీ హాలులో కాకుండా సదరం (మార్చురీ దగ్గర) ఓపీ నెంబర్ 41లో నిర్వహిస్తున్నట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.కే వెంకటేశ్వర్లు వెల్లడించారు. లిఫ్ట్ పని చేయక పోవడంతో అక్కడికి మార్చినట్లు తెలియజేశారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఈ సర్టిఫికెట్లు అర్హులకు ఇస్తామన్నారు. ప్రభుత్వం రోగులకు పెన్షన్ పెంచడానికి అనుమతులు జారీ చేసిందని తెలిపారు.

చందన బ్రదర్స్‌లో చోరీ

కర్నూలు క్రైం, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): అబ్దుల్లా ఖాన్ ఎస్టేట్‌లోని చందన బ్రదర్స్ దుస్తుల షోరూంలో చోరీ జరగింది. క్యాష్ కౌంటర్‌లో ఉన్న రూ.2.30 లక్షల నగదును గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేశారు. సోమవారం అర్ధరాత్రి తర్వాత షోరూం నిర్వాహకులు తాళాలు వేసి వెళ్లిపోయారు. మంగళవారం వచ్చి చూస్తే క్యాష్ కౌంటర్లు తెరిచి ఉన్నట్లు మేనేజర్ మునీశ్వర్ రావు గుర్తించారు. అందులో ఉన్న నగదు మాయమైనట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. సీఐ నాగరాజరావు సంఘటనా స్థలానికి వెళ్లి వివరాలు సేకరించారు. సమీపంలోని సీసీ కెమెరాలు పరిశీలించారు. సీసీ కెమెరాల ఆధారంగా పోలీసులకు కొన్ని వివరాలు లభించాయి. షోరూం పై భాగం నుంచి దొంగలు కిందకు వచ్చినట్లు పోలీసులు గుర్తించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ముంబై పోలీసులమని సైబర్ నేరస్థుల వల

- రూ.3.60 లక్షలు మోసపోయిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు

డోన్ రూరల్, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): డోన్ పట్టణం శ్రీరామ్‌నగర్‌కు చెందిన ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి సైబర్ నేరస్థుల వలలో చిక్కుకుని మోసపోయారు. శ్రీరామ్‌నగర్‌కు చెందిన భార్యాభర్తలు కృష్ణ, శిరీషలకు ముంబై నుంచి ఫోన్ వచ్చింది. ఇంగ్లీషులో మాట్లాడుతూ తాము ముంబై పోలీసులమని చెప్పారు. ఇల్లీగల్ యాక్టివిటీస్‌లో మీ పేర్లు చూపిస్తున్నాయని, త్వరితగతిన ముంబైకి రావాలని ఫోన్‌లో ఒత్తిడి చేయడంతో వారు ఉక్కిరి బిక్కిరి అయ్యారు. ఆ సమయంలో వివరాలు తెలియపరచాలని సైబర్ నేరస్థులు ఫోన్‌లో అడుగగా తన భార్య పేరు మీద ఉన్న అకౌంటు వివరాలు కృష్ణ తెలియజేశాడు. ఆ తర్వాత తన భార్య అకౌంటు నుంచి రూ.3.60 లక్షల దాకా ట్రాన్స్‌ఫర్ అయింది. మోసపోయానని తెలుసుకున్న బాధితుడు సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

మంత్రి టీజీని అభినందించిన చంద్రబాబు



సీఎం చంద్రబాబుతో రిలయన్స్ ఇండస్ట్రీస్ ప్రతినిధులు, మంత్రులు నారా లోకేశ్, టీజీ భరత్ తదితరులు

కర్నూలు, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): పరిశ్రమలు తీసుకురావడంలో మంత్రి టీజీ భరత్ కృషి అభినందనీయమని సీఎం చంద్రబాబు కొనియాడారు. మంగళవారం అమరావతిలో సీఎం చంద్రబాబు సమక్షంలో రిలయన్స్ ఇండస్ట్రీస్ ప్రతినిధులు రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం (ఎంఓయూ) చేసుకుంది. రాష్ట్రంలో 500 కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్ ఏర్పాటు ద్వారా రాష్ట్రానికి రూ.57,650 కోట్ల ఆదాయంతోపాటు 2.5 లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. ఈ పరిశ్రమలను తీసుకు రావడంలో మంత్రులు టీజీ భరత్, గట్టిపాటి రవికుమార్‌లు కృషి చేశారని చంద్రబాబు అభినందించారు.

ఉపాధ్యాయులకు పదోన్నతి కల్పించాలి

కర్నూలు ఎడ్యుకేషన్, నవంబరు 12(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి జిల్లాలోని మున్సిపల్ పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలని మంగళవారం ఏపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు జి.హృదయరాజు జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు ఎస్.ఇస్మాయిల్, మరియానందంలు డీఈవో శ్యామూల్ పాల్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నంద్యాలలో నాలుగు పీడీ పోస్టులు ఉన్నప్పటికీ అన్నీ కూడా డైరెక్టు రిక్రూట్‌మెంట్‌కు చూపుతున్నట్లు తెలిపారు. ఆదోని మున్సి పాలిటీలో కూడా 3 పోస్టులు స్కూల్ అసిస్టెంట్లు ఖాళీగా ఉన్నప్పటికీ ఒక్కటి కూడా పదోన్నతికి ఖాళీ చూపలేదని తెలిపారు. పదోన్నతులు రిక్రూట్‌మెంట్ 70:30 శాతం నిష్పత్తిని కోరుతూ పదోన్నతులు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో కే.తిమ్మప్ప, సాంబశివుడు, పెద్దస్వామి, జి.శ్రీనివాసరెడ్డి, నరేంద్ర, రామకృష్ణ, రాంప్రసాద్ పాల్గొన్నారు.

తుంగభద్రకు 192 టీఎంసీలు

(5వ పేజీ తరువాయి)



ఎల్లెల్సీ

నీటి సంవత్సరం జూన్ 1 నుంచి మే 31 వరకు 212 టీఎంసీలు వరద వినియోగించుకునేలా రిజర్వాయర్ డిజైన్ చేశారు. కృష్ణా వాటర్ డిస్ప్యూట్ ట్రిబ్యునల్-1 (కేడబ్ల్యుడీటీ) అవార్డు ప్రకారం కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో కాలువలకు నికర జలాల కేటాయింపులు చేశారు. ప్రతి ఏటా నీటి సంవత్సరం ప్రారంభంలో టీబీపీ బోర్డు వాటర్ రివ్యూ కమిటీ సమావేశమై గడిచిన పదేళ్లగా జలాశయంలో చేరిన వరద లెక్కలు ఆధారంగా నీటి చేరికపై అంచనా వేస్తారు. నవంబరు లేదా డిసెంబరులో తుది అంచనాలు వేస్తారు. ఈ నీటి సంవత్సరంలో జూన్ నెలలో జరిగిన సమావేశంలో 172 టీఎంసీలు చేరవచ్చని అంచనా వేశారు. అందుకు ఎక్కుగా వరద వచ్చింది. దీంతో 192 టీఎంసీలకు తుది అంచనా వేశారు. ఈ మేరకు కేడబ్ల్యూడీటీ అవార్డు దామాషా ప్రకారం పంపిణీ చేశారు.

● ఆంధ్ర వాటాగా 60.227 టీఎంసీలు

తుంగభద్ర జలాశయం నుంచి ఈ ఏడాది 192 టీఎంసీల వినియోగంపై అంచనా వేసి పంపకాలు చేశారు. బచావత్ అవార్డు ప్రకారం కర్ణాటక 138.990 టీఎంసీలు (65.56 శాతం)కు గానూ 125.878 టీఎంసీలు, ఆంధ్రప్రదేశ్ వాటా 66.50 టీఎంసీలు (31.37 శాతం)కు గానూ 60.227 టీఎంసీలు, తెలంగాణ 6.51 టీఎంసీలు (3.07 శాతం)కు గాను 5.896 టీఎంసీలు కేటాయించారు. కర్నూలు జిల్లాలో ఎల్లెల్సీ నీటి వాటా 24 టీఎంసీలకు గానూ 21.736 టీఎంసీలు, కేసీ కాలువ వాటా 10 టీఎంసీలకు గానూ 9.057 టీఎంసీలు, అనంతపురం జిల్లాలో హెచ్చెల్సీ వాటా 32.50 టీఎంసీలకు గానూ 29.434 టీఎంసీలు కేటాయింపులు చేశారు.

● 33.071 టీఎంసీలు మిగులు:

తుంగభద్ర నీటి కేటాయింపులు పరిశీలిస్తే.. ఎల్లెల్సీ వాటా 21.736 టీఎంసీలకు గానూ 8.526 టీఎంసీలు వాడుకోగా 13.21 టీఎంసీలు మిగులుగా ఉన్నాయి. కేసీ కెనాల్ వాటా 9.057 టీఎంసీల్లో ఏమాత్రం వాడుకోలేదు. అనంతపురం జిల్లాకు హెచ్చెల్సీ వాటా 29.434 టీఎంసీలు కేటాయిస్తే 18.629 టీఎంసీలు వాడుకోగా 10.805 టీఎంసీలు మిగులుగా ఉన్నాయి. ఈ లెక్కన రాష్ట్ర వాటాలో 60.227 టీఎంసీలకుగాను 27.155 టీఎంసీలు ఇప్పటికే వినియోగించుకోగా.. డ్యాంలో 33.071 టీఎంసీలు మిగులు జలాలుగా ఉన్నాయి. ఎల్లెల్సీ కింద ఆలూరు, ఆదోని, మంత్రాలయం, ఎమ్మిగనూరు, కోడుమూరు నియోజకవర్గాల్లో ఖరీఫ్, రబీలో 1.51 లక్షల ఎకరాలకు సాగునీరు, 195 గ్రామాలకు తాగునీరు అందుతుంది. ఈ ఏడాది ఏప్రిల్ ఆఖరు వరకు సాగునీరు ఇవ్వవచ్చని అంచనా వేస్తున్నారు.

● ఏపీ వాటాలో వివిధ కాలువకు కేటాయింపులు (టీఎంసీల్లో)..

కాలువ	వాటా	కేటాయింపు	వాడుకున్నది	మిగులు
ఎల్లెల్సీ	24.00	20.736	8.526	13.21
కేసీ కెనాల్	10.00	9.057	--	9.057
హెచ్చెల్సీ	32.50	29.434	18.629	10.805
మొత్తం	66.50	60.227	27.155	33.071

● నీటి కేటాయింపులు (టీఎంసీల్లో):

రాష్ట్రం	వాటా	కేటాయింపు
కర్ణాటక	138.990	125.878
ఆంధ్రప్రదేశ్	66.500	60.226
తెలంగాణ	6.510	5.896
మొత్తం	212	192

హైవే టెర్రర్

- తరచూ రోడ్డు ప్రమాదాలు
- పది రోజుల్లోనే ఆరుగురి మృతి



ప్రమాదాలకు నిలయంగా మారిన ఆదోని- మంత్రాలయం జాతీయ రహదారి



ప్రమాదానికి గురైన కారు

ఎమ్మిగనూరు, నవంబరు 12(ఆంధ్రజ్యోతి): ఆదోని-మంత్రాలయం జాతీయ రహదారి(167) ప్రమాదాలకు నిలయంగా మారింది. ఆ హైవేపై ప్రయాణించాలంటే టెర్రర్‌గా మారింది. కేవలం పది రోజుల వ్యవధిలోనే ఈ హైవేపై రెండు భారీ ప్రమాదాలు చోటు చేసుకొని ఆరుగురు దుర్మరణం పాలయ్యారు. అంతేగాక గతంలో సైతం ఇదే హైవేపై హాలహర్వి గ్రామ సమీపంలోను, ఎమ్మిగనూరు పట్టణంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ దగ్గర రెండు ప్రమాదాల్లో నలుగురు మృత్యువాత పడ్డారు. ఈ ప్రమాదాల్లో ప్రధానంగా యువకులు ఎక్కువశాతం మృతి చెందారు. హైవేపై ప్రయాణించాలంటేనే ప్రయాణికులు, వాహనదారులు భీతిల్లుతున్నారు. ప్రమాదాలకు అడ్డుకట్ట వేసేందుకు సంబంధిత శాఖ అధికారులు చర్యలు తీసుకున్న దాఖలాలు కనిపించడంలేదు. ప్రధానంగా అతివేగం వల్లే ఈ ప్రమాదాలు చోటు చేసుకొని ప్రాణాలు గాల్లోకలుస్తున్నాయి. ఎంతో భవిష్యత్తు ఉన్న యువకులు కొద్దిపాటి ఆనందం కోసం అతివేగంగా వాహనాలు నడిపి ప్రాణాలు కోల్పోయి తల్లిదండ్రులకు తీవ్రమనోవేదనను మిగులుస్తున్నారు.

పది రోజుల్లోనే ఆరుగురి మృతి

ఆదోని-మంత్రా లయం హైవేపై ముగతి, దర్మాపురం గ్రామాల మధ్యలో పది రోజుల వ్యవధిలో రెండు రోడ్డు ప్రమాదాలు జరిగాయి. 10 రోజుల క్రితం ఓ ఆటోను వెనుక నుంచి వేగంగా వస్తున్న కర్ణాటకకు చెందిన కారు ఢీకొట్టడంతో ఆటోలో ప్రయాణిస్తున్న ముగ్గురు మహిళలు తీవ్రంగా గాయపడి మృతిచెందారు. అలాగే రెండు రోజుల క్రితం హైవేపై ముగతి మోడల్‌స్కూల్ సమీపంలో రెండు బైకులు ఢీకొని ముగ్గురు యువకులు మృతి చెందారు. అలాగే హాలహర్వి, ఎమ్మిగనూరు పట్టణంలోని కమిటీ సర్కిల్, విద్యుత్ సబ్‌స్టేషన్, ఎంజీ సర్కిల్, అన్నమయ్య సర్కిల్, హనుమాపురం గ్రామ సమీపం, కోటేకల్ క్రాస్‌రోడ్డు, బోడబండ, బనవాసి, జవహర్ నవోదయ వరకు ఇలా నిత్యం హైవేపై ఎక్కడో ఒకచోట ప్రమాదాలు జరుగుతున్నాయి. దీంతో ఎంతో మంది ప్రాణాలు గాల్లో కలిసిపోతుండగా మరికొంతమంది అవయవాలు కోల్పోయి అవిటివారిగా మారుతున్నారు. ఇప్పటికైనా హైవే అధికారులు స్పందించి ప్రమాదాలు జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.

యురేనియం తవ్వకాలు వైసీపీ అభూతకల్పన

- కప్పట్రాళ్లలో తవ్వకాలకు ఆస్కారమేలేదు
- అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఎమ్మెల్యే కేఈ



మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతున్న కేఈ శ్యాంబాబు

పత్తికొండ, నవంబరు 12: కప్పట్రాళ్లలో ప్రభుత్వం యురేనియం తవ్వకాలు వైసీపీ ఎమ్మెల్యే ఎమ్మెల్యే విరుపాక్షి అభూత కల్పనే అని పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు అన్నారు. మంగళవారం అమరావతిలోని అసెంబ్లీ మీడియా పాయింట్‌లో మంత్రి టీజీ భరత్, జిల్లా ఎమ్మెల్యేలతో కలసి ఆయన మీడియాతో మాట్లాడారు. యురేనియం తవ్వకాలు జరిగితే చుట్టుపక్కల 150 కిలో మీటర్ల పరిధిలో రేడియేషన్‌తో ప్రజలు క్యాన్సర్ బారిన పడతారని, ఉళ్లకు ఊళ్లు ఖాళీ చేయాల్సి వస్తుందన్న ప్రచారాలతో అల్లకల్లోలం సృష్టిస్తున్నారని తెలిపారు. దీంతో ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లగా యురేనియం తవ్వకాలు ఉండవని చెప్పారని తెలిపారు. ఈ విషయంపై కప్పట్రాళ్లకు వెళ్లి ప్రజలకు తెలపాలని, అలాగే మీడియా ద్వారా ప్రపంచానికి తెలియజేయమని ఆయన సూచించారని చెప్పారు. నిజానికి కప్పట్రాళ్ల వద్ద యురేనియం నిక్షేపాల గుర్తింపునకు బోరు తవ్వకాలకు అనుమతి ఇచ్చింది అప్పటి వైసీపీ ప్రభుత్వమేనని, అప్పుడు ప్రభుత్వంతోపాటు వత్తాసుపలికిన ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి ఈరోజు ప్రజల వద్దకు వచ్చి యురేనియం తవ్వకాలతో అన్యాయం జరిగిపోతోందంటూ గగ్గోలు పెట్టడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఇప్పటికి, ఎప్పటికి కప్పట్రాళ్లలో యూరేనియం తవ్వకాలు ఉండవని ఆయన స్పష్టం చేశారు. ఆయనతోపాటు ఎమ్మెల్సీ బీటీ నాయుడు, ఎమ్మిగనూరు, కొడుమూరు, ఆదోని ఎమ్మెల్యేలు జయనాగేశ్వరరెడ్డి, బొగ్గుల దస్తగిరి, పార్థసారథిలు ఉన్నారు.

శాస్త్రీయ విజ్ఞానంపై అవగాహన కల్పించాలి

జిల్లా విద్యాశాఖ అధికారి శ్యామ్యూల్ పాల్



సమావేశంలో మాట్లాడుతున్న డీఈవో శ్యామ్యూల్ పాల్

కర్నూలు ఎడ్యుకేషన్, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): విద్యార్థుల్లో శాస్త్రీయ విజ్ఞానంపై అవగాహన కల్పించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి శ్యామ్యూల్ పాల్ అన్నారు. బీఐఎస్ ఆధ్వర్యంలో లెర్నింగ్ సైన్స్ స్టాండర్స్-12 అను అంశంపై ఉమ్మడి జిల్లాలోని 52 మంది సైన్స్ ఉపాధ్యాయులకు ఒక రోజు వర్క్‌షాపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీఈవో శ్యామ్యూల్ పాల్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. కార్యక్రమంలో సైంటిస్టు బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ డిప్యూటీ డైరెక్టర్ వివేకా వర్ధన్ రెడ్డి, ఉప విద్యాశాఖ అధికారి హనుమంతరావు, ఎంఈవో వినోద్ కుమార్, బ్యూరోఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ ప్రమోషన్ ఆఫీసర్ కృష్ణవీర్‌వర్మ, జిల్లా సైన్స్ అధికారి రంగమ్మ పాల్గొన్నారు.

మహిళపై అత్యాచారయత్నం

గూడూరు నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): గూడూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ గ్రామంలో వివాహితపై గోపాల్ అనే వ్యక్తి అత్యాచారయత్నానికి పాల్పడడంతో కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తిమ్మయ్య తెలిపారు. మహిళ పొలం పనులకు వెళ్తుండగా అదే గ్రామానికి చెందిన గోపాల్ అనే వ్యక్తి అత్యాచారయత్నానికి పాల్పడ్డాడు. ఆ మహిళ తప్పించుకొని గూడూరు పోలీసులను ఆశ్రయించింది. మహిళ ఫిర్యాదు మేరకు గోపాల్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తిమ్మయ్య తెలిపారు.

● **బేతంచెర్ల:** అభం శుభం తెలియని ఏడేళ్ల చిన్నారిపై ఓ వ్యక్తి అత్యాచారయత్నం చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మండలంలోని ఓ గ్రామానికి చెందిన ఓ ఏడేళ్ల బాలికకు వడ్డె చిన్న ఎల్లయ్య మాయమాటలు చెప్పి ఇంట్లోకి తీసుకెళ్లి అత్యాచారయత్నం చేశాడు. చిన్నారి గట్టిగా కేకలు వేయడంతో గ్రామస్థులు అక్కడకు చేరుకునే లోపే వడ్డె చిన్న ఎల్లయ్య అక్కడి నుంచి పరారయ్యాడు. బాలిక ఓ ప్రభుత్వ పాఠశాలలో రెండో తరగతి చదువుతోంది. తల్లి కూలి పనికి వెళ్లగాఎల్లయ్య గమనించి ఈ అఘాయిత్యానికి పాల్పడ్డాడు. బాలిక తల్లి పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఏఎన్ఎంలను యథాస్థానాలకు పంపాలి



డీఎంహెచ్‌వోకు వినతిపత్రం ఇస్తున్న నాగరాజు

కర్నూలు హాస్పిటల్, నవంబరు 12(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి జిల్లాలో ఉన్న ఏఎన్ఎంలను యథాస్థానాలకు పంపాలని ఏపీ తెలుగు నాడు మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం. నాగరాజు డీఎంహెచ్‌వో డ్వార్ ఎల్.భాస్కర్‌ను కోరారు. మంగళవారం సంఘం నాయకులతో కలిసి ఆయన డీఎంహెచ్‌వోకు వినతి పత్రం అందజేశారు. ఉమ్మడి జిల్లాలో ఏఎన్ఎంలు సుదూర ప్రాంతాలకు వెళ్లి కుటుంబానికి దూరంగా ఉన్నారని, కానీ వారి జీతం మాత్రం పాత స్థానమైన ఉప కేంద్రాల్లో తీసుకుంటున్నారని డీఎంహెచ్‌వో దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో ఎ.మాధవరాజు, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి చిన్న ప్రకటన - పెద్ద స్పందన CLASSIFIEDS

CHANGE OF NAME
I, BADAI AYESHA NAAZ (Old Name) R/o. H.No: 1-7, Masjid street, Santhanikota (V), Nandi kotkur (M), Nandyal dist, AP., have changed my name as SYEDA AYESHA NAAZ (New Name) W/o. SAYED KHAJAMOINUDDIN
AJL-202581

CHANGE OF NAME
I, KAIRUPPALA PRADHANI NIRMALA (old name) R/o H.No: Flat No:103, Sai Nikethan Apartment, Nehru Nagar, Kurnool Dist, A.P, have changed my name as PRADHANI NIRMALA (NEW NAME) W/o PRADHANI BALARANGAPPA
AJL-202746

CHANGE OF NAME
I, VANKADARU SRINATH GUPTA S/o. VANKADARU DEVENDRANATH GUPTA, H.No.20/76-5-A, DSP BUNGLOW, ADONI - 518 301, KURNOOL DIST, AP., CHANGED MY NAME FROM VANKADARU SREENATHA GUPTA S/o.VANKADARU DEVENDRANATH GUPTA (OLD NAME) TO VANKADARU SRINATH GUPTA S/o. VANKADARU DEVENDRANATH GUPTA (NEW NAME) FOR ALL PURPOSES
AJL-202955

CHANGE OF NAME
I, KAIRUPPALA PRADHANI BALARANGAPPA (old name) R/o H.No: Flat No:103, Sai Nikethan Apartment, Nehru Nagar, Kurnool Dist, A.P, have changed my name as PRADHANI BALARANGAPPA (NEW NAME) S/o CHINNA VEERAPPA PRADHANI
AJL-202746

బంగారం కొనబడును
మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్, ఫైనాన్స్‌లో తాకట్టులో వున్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్, షిఫ్టింగ్ చేయబడును.(రిటైర్డు పోలీస్ డిపార్టుమెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ. సంప్రః 7382114647
AJA-198468

PASSPORT MISSING
I,Vadde Siva, S/o Vadde ranga swamy, have lost my Indian original passport bearing no: M3145058, issued at Hyderabad date: 24-10-2014, has been lost by me, while applying white wash to my house which was arranged/kept with my passport.I have lost my said passport. if any one found please inform to this address.H No: 87/1392-M-M-13,Vasavi Nagar, Kurnool Dist, A.P
AJL-202746

FOR ADVERTISEMENTS CONTACT. Cell: 99854 11369

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటన దారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు. మేనేజర్ - ఏడివిటి



విజయవంతం చేయండి: కలెక్టర్

సహకార వారోత్సవాల పోస్టర్లు విడుదల


పోస్టర్లను విడుదల చేస్తున్న కలెక్టర్ తదితరులు

కర్నూలు కలెక్టరేట్, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో 71వ అఖిల భారత సహకార వారోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని కలెక్టర్ పి.రంజిత్ బాషా సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని కలెక్టర్ చాంబరులో 71వ అఖిల భారత సహకార వారోత్సవాలు సంబంధించి పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 71వ అఖిల భారత సహకార వారోత్సవాలు ఈ నెల 14 నుంచి 20 వరకు నిర్వహిస్తున్నా మన్నారు. నవంబరు 14న సహకార మంత్రిత్వ శాఖ కొత్త కార్యక్రమాల ద్వారా ఉద్యమాన్ని బలోపేతం చేసే కార్యక్రమాలు, 15న సహకార సంఘాలలో నూతన ఆవిష్కరణలు, సాంకేతిక, సుపరిపాలన కార్యక్రమాలు, 16న వ్యవస్థాపకత, ఉపాధి కల్పన, నైపుణ్య అభివృద్ధిని పెంపొందించడంలో సహకార సంఘాల పాత్ర, 17న సహకార సంస్థలు, వ్యాపార ప్రయోజిత సంస్థలుగా రూపాంతరం కార్యక్రమాలు, 18న సహకారసంఘాల మధ్య సహకారాన్ని పెంపొందించే కార్యక్రమాలు, 19న మహిళలు, యువత, బలహీనవర్గాల కోసం సహకార సంఘాలు కార్యక్రమాలు, 20న సుస్థిర అభివృద్ధి లక్ష్యసాధనలో మెరుగైన ప్రపంచాన్ని నిర్మాణంలో సహకార సంఘాల పాత్ర తదితర కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ బి.నవ్య, డీసీవో రామాంజనేయులు, సీఈవో విజయ్ కుమార్, డివిజనల్ కో-ఆపరేటివ్ అధికారి జఫ్రీన్, సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలపై పోరాటం



మాట్లాడుతున్న పీడీఎస్‌యూ రాష్ట్ర కార్యదర్శి రాజేష్

కర్నూలు ఎడ్యుకేషన్, నవంబరు 12(ఆంధ్రజ్యోతి): విద్యా రంగ సమస్యలపై పోరాడాలని పీడీఎస్‌యూ రాష్ట్ర కార్యదర్శి రాజేష్, టీయూసీఐ తిరుపాల్ పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక మాస్టర్ జూనియర్ కళాశాలలో విద్యార్థి అమరవీరుల సభను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా రంగాన్ని గాలికి వదిలేసిందన్నారు. కొఠారి కమిషన్ ప్రకారం విద్యకు బడ్జెట్‌లో కేటాయించిన నిధులను మంజూరు చేయడంలేదని, విద్యార్థుల పెండింగ్ ఫీజులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నాయకులు రాజు, అభి, సుధీర్, వెంకటేష్ పాల్గొన్నారు.

'అవినీతిపై విచారణ జరిపించాలి'

కర్నూలు న్యూసిటీ, నవంబరు 12(ఆంధ్రజ్యోతి): ఉపాధి హామీ పథకంలో జరిగిన అవినీతిపై విచారణ జరిపించాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నారాయణ డిమాండ్ చేశారు. మంగళవారం డ్వామా ఇన్‌చార్జి పీడీ జి.నాసరరెడ్డిని జడ్పీ ఆవరణలో కలిసి వినతిపత్రం అందజేశారు. నారాయణ మాట్లాడుతూ తుగ్గలి మండలంలో వైఎస్సార్ జల కళ కింద 19 గ్రామాల్లో బోరు బావులు మంజూరు చేశారన్నారు. ఒకే గ్రామంలో 14 బోర్లు వేశామని తప్పుడు రిపోర్టుతో బిల్లులు డ్రా చేసినట్లు పత్రికల్లో కథనాలు వచ్చాయన్నారు. దానిపై విచారించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

PASSPORT LOSS

I, CHERUKURI ANJANEYULU S/o, CHERUKURI NAGANNA, aged about 49 years, residing at H.No 45-85-318, Narasimha reddy Nagar, Kurnool City, Kurnool district, A.P. India,
That the Original Passport Vide Passport No.B6172913, Date of issue: 12.03.2001, Date of Expiry : 11.03.2011, and File No. HYDA00407001 which has been issued to me by the Passport authorities, Hyderabad,, has been lost by me, while I am travelling from State Bank of India, Main Branch to Passport Office, Kurnool City, in the middle of the way the bag was missed on 01-08-2024 which was arranged/kept with my Passport. Then I knew that, I have missed and I lost my Original Passport at that time and inspite of my best efforts I am unable to trace out it and it is lost beyond recovery. In case if it is traced in future, I shall submit it to concerned authorities.
That the above stated facts are true and correct to the best of my knowledge and belief if proved to be false I shall be liable for prosecution.

బదిలీలను యథావిధిగా కొనసాగించాలి

కర్నూలు రాజ్‌విహార్ సర్కిల్, నవంబరు 12(ఆంధ్రజ్యోతి): గృహ నిర్మాణ శాఖలో ఇటీవల జరిగిన బదిలీలను యథావిధిగా కొనసాగించాలని ఉద్యోగుల సంఘం ప్రతినిధి హనుమన్న కోరారు. మంగళవారం ఆయన హౌసింగ్ ఇన్‌చార్జి పీడీ చిరంజీవిని కలిసి సమస్యను విన్నవించారు. సెప్టెంబరు నెలలో పూర్వ పీడీ కొంతమంది వర్క్ ఇన్‌స్పెక్టర్లు, కంప్యూటర్ ఆపరేటర్లను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారని, ఈ క్రమంలో వారు ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం నూతనంగా బదిలీ అయిన స్థానాల్లో చేరి విధులు నిర్వర్తిస్తున్నారని తెలిపారు. కానీ వారిని తిరిగి గతంలో పనిచేసిన స్థానాలకే వెళ్లాలని ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు చెబుతున్నారని, ఇప్పటికే దాదాపు 8 ఏళ్లు దూర ప్రాంతాల్లో పనిచేసి అన్నివిధాల ఇబ్బందులకు గురయ్యారన్నారు.

వేతనం చెల్లింపు ఉత్తర్వులపై హర్షం

కర్నూలు ఎడ్యుకేషన్, నవంబరు 12(ఆంధ్రజ్యోతి): సమగ్ర శిక్షలో కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ విధానంలో పనిచేసే ఉద్యోగులకు 21 రోజుల సమ్మె కాలానికి సంబంధించిన వేతనాలను మంత్రి నారా లోకేశ్ ఉత్తర్వులు ఇవ్వడంపై సమగ్ర శిక్ష కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర జేఏసీ కో-చైర్మన్ మహమ్మద్ రఫీ, జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ రాజు, రంగన్న గౌడు ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా మంత్రి లోకేశ్‌కు నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

రేపటి నుంచి జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

ఓర్వకల్లు, నవంబరు 12(ఆంధ్రజ్యోతి): ఓర్వకల్లు, నన్నూరు గ్రామాల్లో నెల 14వ తేదీ నుంచి 20 వరకు 57వ జాతీయ గ్రంథాలయ వారోత్స వాలు నిర్వహిస్తున్నట్లు ఓర్వకల్లు గ్రంథాలయ అధికారి హనుమే నాయక్ మంగళవారం తెలిపారు. 14న బాలుర దినోత్సవం, 15న పుస్తక ప్రదర్శన, 16న గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖులు ఎస్ఆర్ రంగనాథన్, పాతూరి నాగ భూషణం, అయ్యంకి వెంకట రమణయ్యలను స్మరించుకోవడం, 17న స్వాతంత్ర సమరయోధుల గురించి ప్రసంగాలు, 18న గ్రంథాలయ ఆవశ్యకతపై విద్యార్థుల పోటీలు, వ్యాసరచన, క్రీడలు, క్విజ్ పోటీలు, 19న మహిళా సాధికారతపై చర్చ, 20న జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు వేడుకలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

న్యుమోనియాను నివారించవచ్చు

కర్నూలు హాస్పిటల్, నవంబరు 12(ఆంధ్రజ్యోతి): పిల్లలు, వృద్ధుల్లో వచ్చే న్యుమోనియాను నివారించవచ్చునని పల్మనాల జీస్టులు డాక్టర్ సువర్ణలక్ష్మి, కే.వినోద్ ఆచారి అన్నారు. ప్రపంచ న్యుమోనియా దినోత్సవం సందర్భంగా మంగళవారం మెడికవర్ ఆస్పత్రిలో రోగులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ఐదేళ్ల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లల మరణాలకు కారణమైన ఈ వ్యాధి బ్యాక్టీరియా, వైరస్ ఫింగల్ ఇన్‌ఫెక్షన్లు వల్ల వస్తుందన్నారు. మెడికవర్ హాస్పిటల్ కర్నూలు క్లస్టర్ హెడ్ వై.మహేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

డ్రంకెన్ డ్రైవ్‌లో 11 కేసులు నమోదు

కర్నూలు క్రైం, నవంబరు 12(ఆంధ్రజ్యోతి): నగరంలోని సీ.క్యాంపు, కిడ్స్ వరల్డ్ వద్ద ట్రాఫిక్ పోలీసులు మంగళవారం రాత్రి డ్రంకెన్ డ్రైవ్ నిర్వహించారు. ట్రాఫిక్ సీఐ మన్సూరుద్దీన్ ఆధ్వర్యంలో ఆర్ఎస్ఐ హుశేన్, సిబ్బంది తనిఖీలు చేసి 7 ద్విచక్ర వాహనాలు, రెండు ఆటోలు, రెండు బెలోరోస్ (పికప్) వాహనాలు కలిపి మొత్తం 11 కేసులు నమోదు చేశారు. నిందితులపై కేసు నమోదు చేశామని తెలిపారు. వీరిని కోర్టులో హాజరు పరుస్తామని సీఐ మన్సూరుద్దీన్ తెలిపారు.

చదువుతోపాటు క్రీడలు అవసరం

కర్నూలు స్పోర్ట్స్, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు అవసరమని నారాయణ పాఠశాలల ఏజీఎం అన్వర్‌బాషా అన్నారు. మంగళవారం మాధవనగర్ నారాయణ పాఠశాలలో ఈకిడ్స్ విభాగం విద్యార్థులకు ప్రిన్సిపాల్ మహ్మద్ అల్తాఫ్ ఆధ్వర్యంలో ప్రీమియర్ లీగ్ క్రీడలు జరిగాయి. ముఖ్యఅతిథిగా ఏజీఎం అన్వర్‌బాషా హాజరయ్యారు. వైస్ ప్రిన్సిపాల్ రాధ పాల్గొన్నారు.

కాలనీల్లో సమస్యల పరిష్కారానికి చర్యలు: కమిషనర్


ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న కమిషనర్

కర్నూలు న్యూసిటీ, నవంబరు 12(ఆంధ్రజ్యోతి): నగరంలోని వివిధ కాలనీల్లో సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కమిషనర్ ఎస్.రవీంద్రబాబు తెలిపారు. మంగళవారం పలు కాలనీల్లో చేపట్టిన అభివృద్ధి పనులను కమిషనర్ అధికారులతో కలిసి పరిశీలించారు. గీతా నగర్, మురహరినగర్, నిర్మల్‌నగర్, ధనలక్ష్మినగర్, గురురాఘవేంద్రనగర్, సుంకేసుల రోడ్డు, చెక్‌పోస్టు తదితర ప్రాంతాలలో కమిషనర్ పర్యటించారు. రహదారులు అధ్వానంగా ఉన్నాయని, మురుగు కాలువలు లేవని, తాగునీటి సరఫరా సక్రమంగా రావడం లేదని ప్రజలు కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన వెంట ఆరోగ్య అధికారి కే.విశ్వేశ్వరరెడ్డి, డీఈఈ కృష్ణలత, ఏఈ భానుప్రకాష్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ మునిస్వామి ఉన్నారు.

ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్‌గా నంద్యాల నాగేంద్ర


నారా లోకేశ్‌తో నంద్యాల నాగేంద్ర

కర్నూలు అర్బన్, నవంబరు 12(ఆంధ్రజ్యోతి): ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్‌గా టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నంద్యాల నాగేంద్రను కూటమి ప్రభుత్వం నియమించింది. మంగళవారం అమరావతిలోని సచివాలయంలో మంత్రి నారా లోకేశ్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ ప్రతిపక్షంలో ఉన్న సమయంలో అప్పటి సీఎం జగన్మోహన్ రెడ్డి ఆర్యవైశ్యులను ఎన్నో ఇబ్బందులకు గురి చేశారన్నారు. టీడీపీ ఆర్యవైశ్యులకు అండగా ఉంటుందన్నారు. తనకు పదవీ రావడానికి కృషి చేసిన జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లుకు కృతజ్ఞతలు తెలిపారు.

డిసెంబరు 17న బాస్కెట్‌బాల్ ఎంపిక పోటీలు

కర్నూలు స్పోర్ట్స్, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): సీనియర్ 10వ రాష్ట్ర స్థాయి స్త్రీ, పురుషుల బాస్కెట్‌బాల్ ఎంపిక పోటీలు డిసెంబరు 17న డీఎస్‌ఏ అవుట్ డోర్ స్టేడియంలో నిర్వహిస్తున్నట్లు కార్యదర్శి భానుప్రసాద్ మంగళవారం తెలిపారు. 10వ రాష్ట్ర స్థాయి పశ్చిమ గోదావరి జిల్లాలోని మాటేరు గ్రామంలో జిల్లా స్థాయి పోటీలు జరుగుతాయని తెలిపారు.

సోమిశెట్టికి అభినందన


సోమిశెట్టికి పూలబొకే ఇస్తున్న ఆకెపోగు వెంకటస్వామి

కర్నూలు అర్బన్, నవంబరు 12(ఆంధ్రజ్యోతి): కుడా చైర్మన్‌గా నియమితులైన సోమిశెట్టి వెంకటేశ్వర్లును మాజీ జడ్పీ చైర్మన్ ఆకెపోగు వెంకటస్వామి మంగళవారం టీడీపీ కార్యాలయంలో కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆకెపోగు వెంకటస్వామి మాట్లాడుతూ చంద్ర బాబు విజన్ ఉన్న నాయకుడని, టీడీపీతోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమన్నారు. కార్యక్రమంలో మల్లెల పుల్లారెడ్డి, ఆకెపోగు వేణుగోపాల్, శివశంకరాచారి పాల్గొన్నారు.

మరుగుదొడ్లు తొలగించండి

ఓర్వకల్లు, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బైరాపురం గ్రామ ఎస్సీ కాలనీలో రోడ్డుపై అక్రమంగా నిర్మించిన రెండు మరుగు దొడ్లను తొలగించాలని గ్రామానికి చెందిన రామాంజనేయులు, కాలనీవాసులు డిమాండ్ చేశారు. రోడ్డుపై మరుగుదొడ్లను నిర్మించడంతో రాకపో కలకు ఇబ్బందిగా ఉందన్నారు. అయితే కాలనీలో పైపులైన్ పోయిందని, ఆ పైపులైన్ పైననే మరుగుదొడ్డిని నిర్మించడంతో కలుషిత నీరు వచ్చే అవకాశం ఉందన్నారు. ఈవిషయంపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేశామన్నారు. అధికారులు స్పందించి మరుగుదొడ్లను తొలగించేలా చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కోరుతున్నారు.

చట్టబద్ధత కల్పించాలి

కర్నూలు కలెక్టరేట్, నవంబరు 12(ఆంధ్రజ్యోతి): షెడ్యూల్ కులాల వర్గీకరణ అడ్డంకులు లేకుండా రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్చి పార్లమెంటులో చట్టబద్ధత కల్పించాలని ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్య క్షుడు దండు వీరయ్య మాదిగ ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం జాయింట్ కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. అంజనేయ మాదిగ, బైరాపురం రాజు, గూడూరు ప్రతాప్, విహార్ దాసు, రాజశేఖర్, సుజాతమ్మ, అయ్యమ్మ పాల్గొన్నారు.

జీవితాన్ని చక్కదిద్దుకోవాలి

కర్నూలు కల్చరల్, నవంబరు 12(ఆంధ్రజ్యోతి): భగవద్గీతలోని సారాంశాన్ని అధ్యయనం చేసి ప్రతి ఒక్కరూ తమ జీవితాన్ని చక్కదిద్దుకోవాలని ప్రముఖ ధార్మిక ప్రవచన బోధకుడు కళ్లే వేణుగోపాల శర్మ అన్నారు. మంగళవారం కార్తీక మాసం ఏకాదశి పర్వదిన సందర్భంగా నగరంలోని గీతా ప్రచార సంఘం ఆధ్వర్యంలో సామూహిక భగవద్గీత పారాయణ కార్యక్రమం నిర్వ హించారు. నగరంలోని సంకల్‌బాగ్‌లోగల గీతా ప్రచార ధామంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో కళ్లే వేణుగోపాలశర్మ ఆధ్యా త్మిక ప్రవచన బోధన చేశారు. ఈ కార్యక్రమంలో సాయి సేవకుడు ఎస్‌జీ మహాబలేష్ పాల్గొన్నారు.

ధర్నాను జయప్రదం చేయండి



మాట్లాడుతున్న జగన్నాథం

కర్నూలు న్యూసిటీ, నవంబరు 12(ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఇళ్లులేని వారికి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ ఈనెల 18న అన్ని సచివాలయాల ఎదుట జరిగే ధర్నాను జయప్రదం చేయాలని ఏపీ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కే.జగన్నాథం పిలుపునిచ్చారు. మంగళవారం సీపీఐ కార్యాల యంలో నగర సహాయ కార్యదర్శి జి.చంద్రశేఖర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే పట్టణ ప్రాంతాలలో మూడు సెంట్ల స్థలం ఇస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. పేదలకు రెండు సెంట్ల స్థలం ఇవ్వడంతో పాటు ఇంటి నిర్మాణం కోసం రూ.5లక్షలు ప్రభుత్వం మంజూరు చేయా లని డిమాండ్ చేశారు. ఈసమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. మునెప్ప, నగర కార్యదర్శి పి.రామక్రిష్ణారెడ్డి, డి.శ్రీనివాసరావు, సి.మహేష్, గోవిందు పాల్గొన్నారు.

ట్రూ అప్ చార్జీల వసూళ్లను ఆపాలి

గూడూరు నవంబరు 12(ఆంధ్రజ్యోతి): ట్రూ అప్ చార్జీల వసూళ్లను ఆపాలని సీపీఎం మండల కార్యదర్శి జె మోహన్ డిమాండ్ చేశారు. మంగళవారం సీపీఎం ఆధ్వర్యంలో గూడూరుతోపాటు చనుగొండ్ల, గుడిపాడు గ్రామాల్లో ప్రజా పోరు ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి జె మోహన్ మాట్లాడుతూ గత నెల రోజులుగా నిత్యావసర వస్తువులు, కూరగాయలు, వంట నూనెల ధరలు ఆకాశాన్నంటాయని, ధరలను నియంత్రాల్సిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చోద్యం చూస్తున్నాయని అన్నారు. ఈనెల 14న మండల కేంద్రాలలో జరిగే ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీ ఎం మండల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

24న కురువల కార్తీక వనభోజనం


కరపత్రాన్ని విడుదల చేస్తున్న ఎంపీ నాగరాజు

కర్నూలు ఎడ్యుకేషన్, నవంబరు 12(ఆంధ్రజ్యోతి): పెద్దపాడు రోడ్డులోని ఆదర్శ పాఠశాల సమీపంలోని బీరప్ప స్వామి దేవాలయం ప్రాంగణంలో ఈనెల 24న కురువల కార్తీక వనభోజనం నిర్వహిస్తున్న సంఘం నాయకులు తెలిపారు. మంగళవారం ఎంపీ క్యాంపు కార్యాల యంలో కురువల కార్తీక వనభోజనానికి సంబంధించిన కరపత్రాన్ని ఎంపీ బస్తిపాటి నాగరాజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీల కతీతంగా కురువలంతా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపుని చ్చారు. కార్యక్రమంలో జిల్లా కురువ సంఘం అధ్యక్షుడు పత్తికొండ శ్రీనివాసులు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుడిసె శివన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎంకే రంగస్వామి, పాల సుంకన్న, శ్రీలీలమ్మ, పెద్దపాడు ధనుం జయ, వెంకటరాముడు పాల్గొన్నారు.

17న యాదవ సంఘం ఆధ్వర్యంలో..

కర్నూలు న్యూసిటీ: యాదవ కార్తీక వన భోజనాన్ని ఈనెల 17న నిర్వహించనున్నట్లు ఆర్ఆర్ హస్పటల్ అధినేత, డాక్టర్ బాలమద్దయ్య అన్నారు. మంగళవారం ఆయన పోస్టరును విడుదల చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రూపాల సంగమేశ్వ రాస్వా మి దేవాలయం (జగన్నాథగట్టు)లో జరిగే కార్యక్రమాన్ని యాదవులంతా హాజరు కావాలని పిలుపునిచ్చారు.

24న వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో..

కర్నూలు కలెక్టరేట్: నగరంలోని బళ్లారి రోడ్డులోని వెంకట్‌నాయుడు ఫంక్షన్ హాలులో ఈనెల 24న వాల్మీకుల కార్తీక వనభోజనం నిర్వహిస్తున్నట్లు సంఘం నాయకులు తలారి కృష్ణ నాయుడు, బేతం కృష్ణుడు, మహర్షి, రమణ తెలిపారు. సోమవారం వారు మాట్లాడుతూ కార్తీక వనభోజనానికి వాల్మీకులంతా హాజరు కావాలని కోరారు. కార్యక్ర మంలో శేఖర్, విష్ణు, లక్ష్మణ్, కృష్ణయ్య, వినోద్ కుమార్, శేషు పాల్గొన్నారు.

జిమ్నాస్టిక్ క్రీడాకారులకు కలెక్టర్ అభినందన

కర్నూలు కల్చరల్, నవంబరు 12(ఆంధ్రజ్యోతి): ఇటీవల కాకినాడలో నిర్వహించిన రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ జిమ్నాస్టిక్ చాంపియన్‌షిప్ (అండర్ 19) పోటీల్లో జిల్లా క్రీడాకారులు 4 బంగారు, ఒక కాంస్య పతకాలు సాధించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని క్రీడాకారులకు కలెక్టర్ పి.రంజిత్ బాషా అభినందించారు. జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి భూపతిరావు, జాయింట్ కలెక్టర్ నవ్య, జిమ్నాస్టిక్ కోచ్ పవన్ కుమార్ పాల్గొన్నారు.

'ప్రజలను మోసం చేసిన కూటమి ప్రభుత్వం'

కర్నూలు న్యూసిటీ, నవంబరు 12(ఆంధ్రజ్యోతి): ప్రజలకు సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తామని కూటమి ప్రభుత్వ మోసం చేసిందని సీపీఎం జిల్లా కార్యదర్శి డి.గౌస్‌దేశాయ్ అన్నారు. మంగళవారం బుధవారపేటలో జరిగిన ప్రజాపోరు కార్యక్రమంలో గౌస్‌దేశాయ్ మాట్లాడుతూ ఇసుక పాలసీలో ఉచితంగా ఇసుక ఇస్తామని ప్రజలను నమ్మించారన్నారు. ఐదు నెలల్లోనే ప్రజలపై మోయలేని భారాలు వేశారనర్నారు. రాష్ట్రవ్యాప్తంగా నిత్యావసర సరుకుల ధరలు, విద్యుత్ చార్జీలు తగ్గించాలని కోరుతూ 14న కలెక్టరేట్ ఎదుట జరిగే ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. షరీఫ్, రాముడు, సుధాకరప్ప, ఆనంద్‌బాబు, రామక్రిష్ణ పాల్గొన్నారు.

అవార్డు గ్రహీతకు సన్మానం

కర్నూలు అర్బన్, నవంబరు 12(ఆంధ్రజ్యోతి): ఉర్దూ శాఖలో అసిస్టెంట్ ప్రొఫెసర్ కాంట్రాక్టు కింద పనిచేస్తున్న డాక్టర్ ఖాజీ అమతుర్ రహీం ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు సాధించడం అభినందనీయమని ఇన్‌చార్జి ఉపకులపతి ప్రొఫెసర్ పీఎస్ షావలి అన్నారు. మంగళవారం డాక్టర్ అబ్దుల్ హక్ ఉర్దూ యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన కార్యక్ర మంలో రిజిస్ట్రార్ వి.లోకనాథ్, ఆధ్యాపకులు శాలువ కప్పి జ్ఞాపికతో సన్మానించారు. ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ మహబూబ్ బాషా, సిబ్బంది పాల్గొన్నారు.

విజేతకు అభినందనలు

కర్నూలు రూరల్ నవంబరు 12(ఆంధ్రజ్యోతి): కర్నూలు మండలం ఈ.తాండ్రపాడు గ్రామ జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన ఎం.సంతోష్ రాష్ట్ర స్థాయి రగ్బీ పోటీల్లో ప్రతిభ కనబరిచారు. ఇటీవల కడప జిల్లా కమలాపురంలో జరిగిన 68వ రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ రగ్బీ చాంపియన్‌షిప్‌లో ప్రతిభ చాటి సంతోష్ రెండో స్థానంలో నిలిచారు. మంగళ వారం ఈ.తాండ్రపాడులోని జడ్పీ హైస్కూల్‌లో అభినందన సభ నిర్వహి ంచారు. ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు కె.శైలజ, ఉపాధ్యాయులు, సంతోష్‌ను, వ్యాయామ ఉపాధ్యాయుడు గణపతిని అభినందించారు.

రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీకి విద్యార్థి ఎంపిక

కోడుమూరు రూరల్, నవంబరు 12(ఆంధ్రజ్యోతి): మండలంలోని అమడగుంట్ల జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థి భాగ్యరాజు రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికైనట్లు హెచ్ఎం అనంతయ్యయాదవ్ తెలిపారు. ఇటీవల కర్నూలు అవుట్‌డోర్ స్టేడి యంలో జరిగిన క్రికెట్ పోటీలో విద్యార్థి మంచి ప్రతిభ కనబరచినట్లు తెలిపారు. ఈ నెల 25 నుంచి తూర్పు గోదావరి జిల్లాలోని అమలాపు రంలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలో భాగ్యరాజు పాల్గొంటారని చెప్పారు.







సోషల్ మీడియా వైసీపీ సైకోలపై కేసు నమోదు

ఆదోని రూరల్, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): సోషల్ మీడియా వైసీపీ సైకోలపై ఆదోనిలో కేసులు నమోదయ్యాయి. సీఎం చంద్రబాబు, ప్రభుత్వంపై అసభ్యకరమైన పోస్టులు పెడుతున్నారని తూర్పుగోదావరి జిల్లా, అనపర్తి నియోజకవర్గం, రంగంపేట మండలం వడిశాలూరు గ్రామానికి చెందిన వైసీపీ కార్యకర్తలు చంద్రశేఖర్ అలియాస్ చంద్ర, తిరుపతికి చెందిన లోకేశ్‌పై ఆదోనికి చెందిన ఐటీడీపీ నాయకులు సజ్జద్ హుసేన్, బైచిగేరికి చెందిన హనుమాన్ సింగ్ ఇస్వీ, తాలుకా పోలీస్ స్టేషన్‌లో మంగళవారం ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు కేసులు నమోదు చేసి దర్యాప్తు చేసున్నట్లు ఆదోని రూరల్ సీఐ నల్లప్ప తెలిపారు.

PUBLIC NOTICE

UNDER the instructions of my Client M/s. Shriram Finance Limited, Chennai, Branch at Adoni, I issue the following notice to general public. My Clients intends to grant loan to **Besta Madhuraj, S/o. Besta Ramappa, R/o H.No: 5/1314/4, Hanuman Nagar, Adoni Post, Kurnool Dt.,** by keeping the below mentioned property of him as security by way of Registered Mortgage. As such if anyone have any claims, charges, Mortgages, Sale agreements, Court attachments, Court disputes etc., shall be informed to the address mentioned below in writing within 7 days from the date of this notice. Otherwise later objections will not bind on my client in this regard.

SCHEDULE OF THE PROPERTY

House site bearing plot No: 81, Lakshmamma Nagar, Situated in S.No: 286A, 286C in the total extent of Ac.9.16 Cents of Parvathapuram Village, Adoni Municipality, within the limits of Adoni Sub Registration district and district registration of Kurnool, bounded as follows. **East:** Plot No: 82, **West** : Plot No: 80, **North:** Road, **South:** Plot No: 72. **Total Extent : Ac.0.47 Cents** or **2274** Sq.Yards. **Measurements** : East to West 30 feet or 9.16 meters, North to South 40 feet or 12.19 meters. **Total Extent : 133.33** Sq.Yards

C.SOMA SEKHAR
Advocate, Cell: 94900 00338.

సమ్మె కాలపు జీతాల విడుదలపై హర్షం

ఆలూరు, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): ఉద్యోగులకు 21 రోజుల సమ్మె కాలం జీతాలు విడుదల చేయడం పట్ల ఏపీ సమగ్ర శిక్షా కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జేఏసీ కో కన్వీనర్ మహమ్మద్ రఫీ హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం మాట్లాడుతూ విద్యా శాఖ మంత్రి లోకేష్ నిర్ణయంతో 25,000మంది ఉద్యోగులకు లబ్ధిచేకూరుతుందన్నారు. పీడీఎఫ్ ఎమ్మెల్సీలు ఎస్ లక్ష్మణరావు, ఐ వెంకటేశ్వరరావు, యుటీఎఫ్, సీఐటీయూ, ఉపాధ్యాయ సంఘాలకు ధన్యవాదాలు తెలిపారు.

విద్యతోపాటు క్రీడలూ ముఖ్యమే



మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్

● సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్

ఆదోని అగ్రికల్చర్, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): బాలికలకు విద్యతో పాటు క్రీడలు కూడా ముఖ్యమని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ అన్నారు. మంగళవారం జీఎస్ఆర్ రెసిడెన్షియల్ హైస్కూల్ మైదానంలో ఆదోని జోన్ లెవెల్ బాలికలతో త్రో బాల్ పోటీలను నిర్వహించారు. ముఖ్య అతిథులుగా హాజరైన సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, డీఎస్పీ సోమన్న జ్యోతి ప్రజ్వలను చేసి క్రీడలను ప్రారంభించారు. అనతరం సబ్ కలెక్టర్ క్రీడాకారుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. క్రీడలు విద్యార్థులకు క్రమశిక్షణ, మానసిక ఉల్లాసం, శారీరక ధృడత్వాన్ని ఇస్తాయని అన్నారు. నేడు క్రీడలకు దూరమై సెల్ ఫోన్లకే పరిమితమవుతున్నారని అన్నారు. తల్లిదండ్రులు చదువుపైనే ఒత్తిడి చేస్తున్నారని, క్రీడలను ప్రోత్సహించడం లేదన్నారు. క్రీడలను ప్రోత్సహించేందుకు పాఠశాల యాజమాన్యం ముందుకు రావడం అభినందనీయమన్నారు. పాఠశాల అధినేత గోపాల్ రెడ్డి , హెచ్ఎం సత్య శ్రీ, విజయ్ కుమార్, ఎంఈవో రాజేంద్రప్రసాద్, పీఈటీలు నరసయ్య, నరసింహులు, ఖలీల్ పాల్గొన్నారు.


ఆలూరు నుంచి వలసపోతున్న వ్యవసాయ కూలీలు

కూలీల వలస బాట

ఆలూరు రూరల్, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గం పరిధిలోని వ్యవసాయ కూలీలు వలస బాట పడుతున్నారు. కడుపు చేత పట్టుకుని పిల్లాపాలతో తెలంగాణ, రాయచూరు, గుంటూరు, రాజంపేట తదితర ప్రాంతాలకు వలస పోతున్నారు. అరికేర, హాలేబీడు, తుంబలబీడు, బిలేహాల్, విరుపాపురం, కరిడిగూడ్డం, అరికేర తండా, కొత్తపేట తదితర గ్రామాల నుంచి వలసలు అధికంగా ఉన్నాయి. ఆలూరులో సాగు తాగునీరు, పరిశ్రమలు ఏర్పాటు చేయాలని సీపీఎం నాయకులు నారాయణ స్వామి, షాకిర్ డిమాండ్ చేశారు.

దేవేంద్రప్ప నియామకంపై హర్షం

ఆదోని, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): కురువ కార్పొరేషన్ చైర్మన్‌గా దేవేంద్రప్ప ను నియమించడంపై కురువ సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. పట్టణంలోని సంఘం కార్యాలయంలో చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.

బడ్జెట్‌లో ప్రాజెక్టులకు పెద్ద పీట


మాట్లాడుతున్న ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వీరభద్ర గౌడ్

● ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వీరభద్ర గౌడ్

ఆలూరు, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర బడ్జెట్‌లో సాగునీటి ప్రాజెక్టులకు పెద్ద పీట వేశారని టీడీపీ ఇన్‌చార్జి వీరభద్రగౌడ్ అన్నారు. మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పోలవరంకు అధిక ప్రాధాన్యమిచ్చారన్నారు. వైద్యం, విద్య, వ్యవసాయానికి నిధులు ఇచ్చారన్నారు. ప్రజా సమస్యలపై అసెంబ్లీలో గళం విప్పాల్సిన వైసీపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీకి రాకుండా ఇళ్లల్లో కూర్చోవడం సిగ్గు చేటని, రాజీనామా చేయాలన్నారు. వేదవతి ప్రాజెక్టును పూర్తి చేసేందుకు ప్రభుత్వం సానుకూలంగా ఉందన్నారు. ఈ ప్రాంతం నుంచి ఎమ్మెల్యేగా ఉన్న విరుపాక్షి ఏం చేసున్నాడని ప్రశ్నించారు. పట్టణంలో ఆరేళ్లగా ప్రారంభానికి నోచుకోని షాపింగ్ కాంప్లెక్స్‌కు వేలం నిర్వహించాలని అధికారులకు సూచించామన్నారు.

మాట నిలబెట్టుకున్నాం

ఎన్నికల ముందు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నామని వీరభద్రగౌడ్ తెలిపారు. మర్రిస్వామి మఠం వెనుక పల్లె పండుగ నిధులతో నిలుస్తున్న సీసీ రోడ్డు పనులను పరిశీలించారు. నరసప్ప, నారాయణ, నెట్టెప్ప, రాము యాదవ్, కొమ్ము రామాంజినేయులు, భాస్కర్, కపట్రాల మల్లికార్జున, ఈరన్న, జిలానీ, ముద్దు రంగ, వన్నూరు వల్లి, గోపి, మసాలా జగన్, కిట్టు రాజు పాల్గొన్నారు.

ఇసుక రీచ్ కోసం పరిశీలన

హొళగుంద, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ముద్దటమాగి, మార్లమాడికి గ్రామం వద్ద ప్రవహిస్తున్న వేదవతినదిలో ఇసుక రీచ్ కోసం రెవెన్యూ, మైనింగ్, ఇరిగేషన్, ఆర్‌డబ్ల్యూస్ అధికారులు మంగళవారం నదిని పరిశీలించారు. ఇసుక రీచ్‌లు ఏర్పాటుకు సాధ్యాసాధ్యాలపై వివరాలను సేకరించారు. మార్లమాడికి వద్ద రీచ్ ఏర్పాటుకు అనువుగా లేదని గుర్తించినట్లు తెలిసింది. దీనిపై ఉన్నతాధికారులకు నివేదికలు పంపనున్నట్లు సమాచారం. ఈ కార్యక్రమంలో మైన్స్ ఏడీ రవిచంద్రన్, తహసీల్దార్ సతీష్, డిప్యూటీ తహసీల్దార్ నిజాముద్దీన్, వీఆర్వో నూరంజినేయులు, కార్యదర్శి నాగరాజు పాల్గొన్నారు.

రెవెన్యూ సిబ్బందికి శిక్షణ

పత్తికొండ, నవంబరు 12(ఆంధ్రజ్యోతి): సాగునీటి సంఘాల ఎన్నికల నిర్వహణకు ఆర్డీవో భరత్‌నాయక్ ఆధ్వర్యంలో రెవెన్యూ సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్లు రెవెన్యూ సిబ్బందికి ట్రైనర్లు రియాజ్, రంగడు ఓటర్ల జాబితా, వివిధ అంశాలపై వారు శిక్షణను అందించారు.



విద్యా రంగాన్ని దెబ్బతీయడానికే నూతన విధానం

● ఏఐఎస్ఎఫ్ జాతీయ మాజీ ఉపాధ్యక్షుడు ఈశ్వరయ్య
● ఆదోనిలో ప్రారంభమైన ఏఐఎస్ఎఫ్ జిల్లా 30వ మహాసభలు



ర్యాలీ నిర్వహిస్తున్న ఏఐఎస్ఎఫ్ కార్యకర్తలు

ఆదోని అగ్రికల్చర్, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేసేందుకే కేంద్రం జాతీయ నూతన విద్యావిధానాన్ని బలవంతంగా అమలు చేస్తుందని ఏఐఎస్ఎఫ్ జాతీయ మాజీ ఉపాధ్యక్షుడు గుజ్జుల ఈశ్వరయ్య, రాష్ట్ర అధ్యక్షుడు జాన్సన్ బాబు ఆరోపించారు. మంగళవారం ఆదోనిలో ఏఐఎస్ఎఫ్ 30వ జిల్లా మహాసభలు ప్రారంభమయ్యాయి. ముందుగా ఆర్అండ్‌బీ గెస్ట్ హౌస్ నుంచి వైఎంజీ సర్కిల్ భీమాస్ కూడలి మీదుగా రెడ్డీస్ హాస్టల్ వరకు విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. విద్య కాషాయీకరణకు కుట్ర పన్నారని, శాస్త్రీయమైన విద్యను అమలు చేయకుండా ఆశాస్త్రీయమైన విధానాలతో విద్యావ్యవస్థ కుంటుపడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. నూతన విద్యావిధానం ప్రైవేటు కార్పొరేట్ శక్తులకు లాభం చేకూర్చే విధంగా ఉందన్నారు. రాష్ట్ర బడ్జెట్‌లో విద్యాశాఖకు కేవలం 9శాతం నిధులు కేటాయించడం అన్యాయమన్నారు. ఈ నిధులు పాఠశాలల మరమ్మతులు, ఉపాధ్యాయ ఖాళీల భర్తీ, పుస్తకాలకు సరిపోవన్నారు. ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయకుండా నిరుద్యోగ యువతను మోసం చేస్తున్నారన్నారు. కలిసికట్టుగా పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. సీపీఐ కార్యదర్శి వర్గ సభ్యుడు రామచంద్రయ్య, ఏఐవైఎఫ్ ప్రధాన కార్యదర్శి లెనిన్ బాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు తల్లికి వందనం ఉచిత బస్సుతోపాటు ఏ ఒక్క హామీని అమలు చేయకుండా అన్యాయం చేస్తుందన్నారు. పీఎం మోదీ బేటీ బచావో.. బేటీ పడావో అంటున్నారే తప్ప ఎక్కడ కూడా బాలికలకు రక్షణ లేదన్నారు. జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు మాజీ జిల్లా కార్యదర్శి శ్రీరాముడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుళాయి స్వామి, కార్యదర్శి షాబీర్ బాషా, సీపీఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య, ఎస్టీయూ సోషల్ మీడియా కన్వీనర్ వీరచంద్ర యాదవ్, సీపీఐ జిల్లా కార్యదర్శి సభ్యుడు అజయ్‌బాబు, లక్ష్మి రెడ్డి, కల్లుబావి రాజు, శరత్ కుమార్, రంగాస్వామి, ఆల్ఫావిజ యేంద్ర, థామస్, శ్రీకాంత్, శ్రీరంగ, సుదర్శన్ పాల్గొన్నారు.



ప్రజా ప్రతినిధులు, అధికారులకు 14న శిక్షణ

పత్తికొండ టౌన్, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని ప్రజా ప్రతినిధులు, అధికారులకు గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికపై ఈ నెల 14వ తేదీన శిక్షణ ఇస్తున్నట్లు ఎంపీడీవో సువర్ణలత తెలిపారు. మంగళవారం కార్యాలయంలో మాట్లాడుతూ ఒక్కరోజు శిక్షణ మండల పరిషత్ సమావేశ భవనంలో ఉంటుందన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి పంచాయతీ అభివృద్ధి, ప్రణాళికపై ప్రజా ప్రతినిధులకు, అధికారులకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. 14న ఉదయం 9 గంటలకు ప్రారంభమయ్యే శిక్షణా కార్యక్రమానికి సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీ కోఆప్షన్‌మెంబర్‌తో పాటు మండల స్థాయి అధికారులందరూ హాజరు కావాలని కోరారు.

వైద్యసేవల్లో ప్రమాణాలు పాటించాలి

దేవనకొండ,నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): వైద్యసేవల్లో ప్రమాణాలు పాటించాలని కేంద్ర నాణ్యత ప్రామాణిక బృందం (ఎన్‌క్యూఏఎస్) ప్రతినిధి డాక్టర్ సీమమురళి, నాణ్యత ప్రామాణిక అధికారి పద్మరాజ్ సూచించారు. మంగళవారం పీహెచ్‌సీని పరిశీలించారు. వైద్యులు, సిబ్బంది సరైన వివరాలు ఇవ్వకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. వైద్యశాలను పరిశుభ్రంగా ఉంచాలని, సిబ్బంది బాధ్యతతో పనిచేయాలని, రోగులకు అందుబాటులో ఉండాలని సూచించారు.


సూచనలిస్తున్న కేంద్ర బృందం

నాక్వాస్ జిల్లా అధికారి రూప్‌కుమార్, వైద్యులు విజయభాస్కర్, కళ్యాణ్ ఉన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం


సీఎం చేతుల మీదుగా పురస్కారం అందుకుంటున్న ఖాజాబేగ్

వెల్దుర్తి, నవంబరు 12(ఆంధ్రజ్యోతి): ఎస్.బోయినపల్లె జడ్పీహెచ్ఎస్ హిందీ ఉపాధ్యాయుడు ఎస్ ఖాజాబేగ్ సోమవారం విజయవాడలో సీఎం చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి లోకేశ్ చేతుల మీదుగా రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందుకున్నారు. జిల్లా నుంచి ఎంపికైన ఏకైక ఉపాధ్యాయుడు. గతంలో కర్నూలు ఉమ్మడి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా పురస్కారం అందుకున్నారు.

దుకాణాలకు 21న వేలం

ఆలూరు, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): స్థానిక సంత మార్కెట్‌లో నిర్మించిన 27దుకాణాలకు డీపీవో భాస్కర్ ఆదేశాల మేరకు ఈనెల 21న బహిరంగం వేలం నిర్వహిస్తున్నట్లు పత్తికొండ డివిజనల్ పంచాయతీ అధికారి వీరభద్రప్ప, ఈవో ప్రభాకర్ తెలిపారు. మంగళవారం ఆలూరు గ్రామ పంచాయతీలో విలేఖర్ల సమావేశం నిర్వహించారు. స్థానికుల మాత్రమే అవకాశం ఉందని, ఒక్కో దుకాణానికి రూ.30వేలు డిపాజిట్ చేయాలన్నారు. ఒక దుకాణానికి డిపాజిట్ చెల్లించి మరో దుకాణానికి వేలం పాడేందుకు అవకాశం దుకాణం దక్కనివారి డిపాజిట్‌లు వెన్నక్కి చెల్లిస్తామన్నారు.

'అపార' కష్టాలు

● జనన ధ్రువీకరణకు ప్రజల పడిగాపులు


ఆధార్ కేంద్రంలో వేచి ఉన్న ప్రజలు, విద్యార్థులు

మద్దికెర, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): ఒకే దేశం.. ఒకే విద్యార్థి నినాదంతో కేంద్ర ప్రభుత్వ ప్రవేశపెట్టిన ఆపార్ ఐడీ విద్యార్థులు, వారి తల్లిదండ్రులను అవస్థల పాలు చేస్తోంది. మండలంలో 11 గ్రామాలు ఉండగా, 40 వేలకు పైగా జనాభా, 1,060మంది విద్యార్థులు ఉన్నారు. ఒకటో తరగతి నుంచి ఇంటర్ వరకు చదువుతున్న విద్యార్థులకు ఆధార్ తరహాలో 12 నంబర్ల ఐడీని కేటాయిస్తున్నారు. అయితే వివరాల్లో తప్పులు చేసుకోవడంతో ప్రజలు కార్యాలయం చుట్టూ తిరగాల్సి వస్తోంది. తహసీల్దార్ హుశేన్‌సాహెబ్ మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూస్తున్నామనీ, దరఖాస్తులనూ వెంటనే సంతకాలు చేసి పంపిస్తున్నామన్నారు.







అభివృద్ధికి కృషి చేస్తా: మాజీ ఎమ్మెల్సీ



మాచాని సోమప్ప బాలికల ఉన్నత పాఠశాల మైదానాన్ని పరిశీలిస్తున్న మాజీ ఎమ్మెల్సీ ఇక్బాల్

ఎమ్మిగనూరు టౌన్, నవంబరు 12(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఆసుపత్రి, బాలికల ఉన్నత పాఠశాల, కాలేజీల అభివృద్ధికి కృషి చేస్తానని మాజీ ఎమ్మెల్సీ, రిటైర్డ్ ఐజీ ఇక్బాల్ అన్నారు. మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి పరిసరాలను కమిషనర్ గంగిరెడ్డి, జనసేన నాయకులు చల్లా వరుణ్, డాక్టర్ బాలాజీతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోగులు, వారి సహాయకులు కూర్చోవడానికి సిమెంట్ బెంచీలు, తాగునీరు ఏర్పాటు చేస్తామన్నారు. బాలికల ఉన్నత పాఠశాలలోని గ్రౌండ్‌లో నీరు నిల్వకుండా ఎర్రమట్టి వేయనున్నట్లు తెలిపారు. విద్యార్థినుల గేమ్స్ కోసం రూ. 50,000 విరాళంగా ఇచ్చారు. హెడ్ మాస్టర్ కృష్ణమూర్తి, ఏఎస్సై కిష్టప్ప, ఫారుఖ్ పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటా: బుట్టా రేణుక

నందవరం, నవంబరు 12(ఆంధ్రజ్యోతి): కార్యకర్తలకు అండగా ఉంటానని వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బుట్టా రేణుక అన్నారు. మంగళవారం మండలంలోని ముగతి గ్రామ సర్పంచ్ విరుపాక్షిరెడ్డి, రాఘవరెడ్డి, ఉరుకుందురెడ్డి తారకరాముడు బుట్టారేణుకను సన్మానించారు. గ్రామానికి చెందిన సత్యారెడ్డి ఇటీవల చనిపోవడంతో అతడి బీమా డబ్బులు రూ.5లక్షలు వైఎస్ఆర్ గృహసారధి కింద బాధితురాలు సోమేశ్వరమ్మ ఖాతాలో జమ అయినట్లు తెలిపారు. నాయకులు పేట శ్రీనివాసరెడ్డి, పొణకలదిన్నె సర్పంచ్ నాగరాజు, సోమనాథ్ పాల్గొన్నారు.

సంక్షేమమే లక్ష్యంగా కూటమి పాలన

టీడీపీ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరెడ్డి

మంత్రాలయం, నవంబరు 12(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా సీఎం చంద్రబాబు నాయుడు సారథ్యంలోని కూటమి పాలన సాగుతోందని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరెడ్డి అన్నారు. జగన్ రెడ్డి అసెంబ్లీకి రాకుండా తప్పించుకోవడం సిగ్గు చేటన్నారు. మంగళవారం స్థానిక పంకజ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర బడ్జెట్ సూపర్ సిక్స్ పథకాలు అమలు చేసే దిశగా, వ్యవసాయం, సంక్షేమ, అభివృద్ధిపై ప్రజారంజక బడ్జెట్ అని అన్నారు. ఈ బడ్జెట్‌లో వచ్చే ఐదేళ్లలో రాష్ట్రం అన్ని వర్గాల వారికి సంక్షేమ ఫలాలు అందిస్తోం దన్నారు. ఐదేళ్ల చేసిన అరాచకాలు బయటపడుతాయని జగన్ రెడ్డి అసెంబ్లీకి రాకుండా తప్పించుకుని తిరుగుతున్నాడని ఆరోపించారు. గురు రాఘవేంద్ర, ఆర్డీఎస్‌కు, వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేసిన ఘనత కూటమి ప్రభుత్వానికి చెందుతుందన్నారు. సమావేశంలో మండల కన్వీనర్ పన్నగ వెంకటేశ్ స్వామి, క్లస్టర్ ఇన్‌చార్జి ఎల్లారెడ్డి, టీడీపీ బీసీ సెల్ నియో జకవర్గ అధ్యక్షులు పైబావి అమ ర్నాథ్ రెడ్డి, విజయరామిరెడ్డి, అండే హనుమంతు, తిక్కస్వామి గౌడు, సుంకప్ప పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటాం: పార్టీ కోసం కష్టపడి పని చేసిన కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం చెట్నహల్లి టీడీపీ నాయకులు మాజీ ఎంపీటీసీ బెస్త ఈరన్న రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స తీసుకుని ఇంటికి రాగా వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ పన్నగ వెంకటేశ్ స్వామి, తెలుగు రైతు జిల్లా కార్యదర్శి ఎల్లారెడ్డి, అమర్నాథ్ రెడ్డి, విజయరామిరెడ్డి, రవి, తిక్కస్వామి గౌడు ఉన్నారు.



మాట్లాడుతున్న శ్రీనివాసరెడ్డి

శ్రీమఠంలో నిత్యావసరాలకు టెండర్

పలువురు విరాళాలు ఇచ్చిన దాతలు

మంత్రాలయం, నవంబరు 12(ఆంధ్రజ్యోతి): మంత్రాలయం రాఘవేంద్రస్వామి మఠానికి నాలుగు నెలలకు అవసరమైన నిత్యావసర సరుకులకు పీఠాధిపతి సుబుధేంద్రతీర్థుల ఆధ్వర్యంలో టెండర్ నిర్వహించారు. మంగళవారం గురు నివాస్ భవనంలో టెండరు నిర్వహించారు. బియ్యం, కందిపప్పు, నూనె, చక్కెర, కొబ్బెర, సబ్బులు తదితర వస్తువులపై ఆయా కొటేషన్లు ఉన్నవారు దక్కించుకున్నారు. ఎమ్మిగనూరు చెందిన ఆనంద్ ట్రేడర్స్ యజమాని పది క్వింటాళ్ల ఉప్పు, వంద కేజీల బాస్మతి బియ్యం, 50 కేజీల నువ్వులు, 20 కేజీల నువ్వుల నూనె విరాళంగా ఇస్తానని తెలిపారు. అదేవిధంగా సిరిగుంపకు చెందిన కోసిగి నాగరాజశెట్టి అనే వ్యక్తి సీకాకాయ, వక్కలు 10 కేజీలు విరాళంగా ఇస్తా మని తెలిపారు. దావనగేరి చెందిన లింగేశ్వర్ అనే వ్యాపారి శ్రీమఠానికి అవసరమైన గోధుమ నూక, ఇడ్లీ రవ్వ, కుంకుమను విరాళంగా ఇస్తామని తెలిపారు. ఎమ్మిగనూరు చెందిన రాజారమేష్ అనే వ్యాపారి 35 కేజీల నువ్వుల నూనె, సిరిగుంపకు చెందిన లక్ష్మీనారా యణ శెట్టి 100 కేజీల వంట సోడ, విరాళంగా ఇస్తా మని హామీ ఇచ్చారు. ఉచితంగా విరాళం ఇచ్చిన దాత లకు పీఠాధిపతి శేషవస్త్రం ఇచ్చి ఆశీర్వదించి అభినం దించారు. కార్యక్రమంలో మఠం ఏఏవో మాధవశెట్టి, మేనేజర్ శ్రీపతాచార్, ఈఈ సురేష్ కోనాపూర్, స్టోర్ ఇన్‌చార్జిలు రవికులకర్ణి, నారాయణరావు, సూపరింటెం డెంట్లు, అనంతపురాణిక్, ఐపీ నరసింహమూర్తి, ఎస్టేట్ ఆఫీసర్ బి.శ్రీనివాసరావు, జేపీ స్వామి, దత్తు స్వామి, రాజా రమేష్, ఆనంద్, వాఘేంద్రాచార్‌లు పాల్గొన్నారు.



విరాళం ఇచ్చిన దాతలు, మఠం అధికారులతో పీఠాధిపతి సుబుధేంద్రతీర్థులు

వలసల నివారణకు చర్యలు చేపట్టండి

కౌతాళం, నవంబరు 12(ఆంధ్రజ్యోతి): గ్రామాల్లోనే పనులు కల్పించి వలసలను అరికట్టాలని ఆదోని డీఎల్‌డీవో ప్రభాకర్ రెడ్డి ఆదేశించారు. కౌతాళం ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం మండల అధికారులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో చేపడుతున్న ఉపాధి పనులపై, చెత్తసేకరణ కేంద్రాల పనితీరుపై వివరాలను తెలుసుకున్నారు. వలసల నివారణకు ప్రతి ఒక్కరికి ఉపాధి పనులు కల్పించాలన్నారు. అనంతరం మండల పరిధిలోని సుళేకేరి గ్రామ సచివాలయాన్ని తనిఖీ చేశారు. సమావేశంలో ఎంపీడీవో సుబ్బరాజు, ఏపీవో మాధవ శంకర్, పంచాయతీ కార్యదర్శులు వెంకటేష్, అబ్దుల్ కరీం ఉన్నారు.

పాఠశాలకు స్టీల్ ప్లేట్ల వితరణ

నందవరం, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): మానవ సేవే మాధవసేవ అని, అందులో భాగంగానే విద్యార్థులకు తమ వంతు సాయం చేస్తున్నాని గణిత ఉపాధ్యాయుడు నాగేంద్రకుమార్ అన్నారు. మంగళవారం కనకవీడు జిల్లా పరిషత్ పాఠశాలలో రూ.35 వేల విలువ చేసే స్టీల్ ప్లేట్లను 400 మంది విద్యార్థులకు ప్రధానోపాధ్యాయురాలు గౌరమ్మ అందజేశారు. ఉపాధ్యా యుడు నాగేంద్రకుమార్ మాట్లాడుతూ మానవత దృక్పథంతో సేవ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటేష్, రామ్, నాగరాజు,మీనాక్షి, ఈరన్న, రాజశేఖర్, దవలేశ్వరి పాల్గొన్నారు.

జాతీయ స్థాయి పోటీలకు విద్యార్థులు ఎంపిక


ఎమ్మిగనూరు, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): జాతీయస్థాయి ఫుట్‌బాల్ పోటీలకు ఎమ్మిగనూరు పట్టణానికి చెందిన విద్యార్థులు ఈశ్వర్, అభిరామ్‌రాజ్ ఎంపికయ్యారు. డిసెంబరులో మణిపూర్ రాజధాని ఇంఫాల్‌లో నిర్వహించనున్న అండర్ 19 జాతీయస్థాయి ఫుట్‌బాల్ పోటీల్లో ఆడనున్నారు. జాతీయస్థాయి ఫుట్ బాల్‌పోటీల్లో ఆడేందుకు ఎమ్మిగనూరు విద్యార్థులు ఎంపిక కావటంపై క్రీడాభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



ఎంపికైన విద్యార్థులు

కస్తూర్బా విద్యార్థినులు..

మంత్రాలయం: మండలంలోని చిలకలడోన కస్తూర్బా పాఠశాల విద్యార్థినులు జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ శాంతి తెలిపారు. మంగళవారం పాఠశాలలో విద్యార్థినులను ఆమె అభినందించారు. పవర్ లిఫ్టింగులో శిరీష, లత, శిల్ప, మేఘన, జ్యోతి ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపిక కావడం అభినందనీయమన్నారు. అలాగే మంత్రాలయం ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న రాధమ్మ, ధనలక్ష్మి అండర్-19 ఫుట్‌బాల్ పోటీల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు హెచ్ఎం హంపయ్య, విఠోబరావు తెలిపారు. విద్యార్థినులను పాఠశాల ఫిజికల్ డైరెక్టర్లు నరసింహరాజు, బసవరాజు, చంద్రశేఖర్, రాజశేఖర్, అన్వర్ బాషా అభినందించారు.



కురువ కార్పొరేషన్ డైరెక్టర్‌గా రామకృష్ణ



ఎమ్మిగనూరు, నవంబరు 12(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం పలు కార్పొరేషన్లకు డైరెక్టర్లను నియమిం చింది. ఇందులో భాగంగా రాష్ట్ర కురువ, కురుబ కార్పొరేషన్ డైరెక్టర్‌గా గోనెగండ్ల మండలం గాజులదిన్నె గ్రామానికి చెందిన కురువ రామకృష్ణను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ తనను డైరెక్టర్‌గా నియమించిన సీఎం చంద్రబాబుకు, మంత్రి నారాలోకేష్‌కు, కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజుకు, ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వరరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

ఎస్పీని కలిసిన టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు

కౌతాళం, నవంబరు 12(ఆంధ్రజ్యోతి): కర్నూలు జిల్లా ఎస్పీ బిందుమాధవ్‌ను మంగళవారం టీడీపీ జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డితో కలిసి జిల్లా ఉపాధ్యక్షుడు చెన్న బసప్ప మర్యాద పూర్వకంగా కలిశారు. మండలంలో శాంతి భద్రతలపై ముఖ్యంగా మండలంలో అక్రమ మద్యం, ఇసుక, అసాంఘిక కార్యకలాపాలపై చర్యలు తీసుకోవాలని ఎస్పీని కోరినట్లు చెన్నబసప్ప తెలిపారు. అనంతరం కర్నూలులోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో అనారోగ్యంతో బాధపడుతున్న టీడీపీ నాయకుడు, కుంటనహల్ గ్రామ నాయకుడు దొడ్డన గౌడ్‌ను కలిసి ఆరోగ్యస్థితిని అడిగి తెలుసుకున్నారు.

బీజేపీలో చేరిక

కోసిగి, నవంబరు 12(ఆంధ్రజ్యోతి): మండలంలోని నేలకోసిగి గ్రామానికి చెందిన వైసీపీ కార్యకర్తలు వీర్రాజు, నరసింహులు, గోవిందరెడ్డి, లక్ష్మీకాంత్, బందేష్, వీరారెడ్డి, నాగేంద్ర, మరో పది కుటుంబాల వారు మంగళవారం బీజేపీలో చేరారు. వీరికి బీజేపీ మంత్రాలయం నియోజకవర్గం కన్వీనర్ ఎన్.విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ కండువాలు కప్పుకున్నారు. కార్యక్రమంలో కోసిగి మండల బీజేపీ అధ్యక్షుడు గొళ్ల వీరారెడ్డి, మండల ప్రధాన కార్య దర్శి లక్ష్మన్న, బంగారయ్య పాల్గొన్నారు.

జడ్పీ పాఠశాల తనిఖీ



వివరాలు తెలుసుకుంటున్న సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్

కౌతాళం, నవంబరు 12(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని ఉరుకుంద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మంగళవారం ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ముందుగా పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన వసతి గురించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు గట్టూరి ఈరన్నను అడిగి తెలుసుకున్నారు. మెనూ పాటించాలని, నాణ్యత లోపిస్తే చర్యలు తీసుకుంటామని ఆదేశించారు. పాఠశాలలో ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని, విద్యార్థులకు మెరుగైన బోధన అందించి పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలను సాధించేలా ప్రణాళికలను సిద్ధం చేసి అమలు చేయాలన్నారు. అనంతరం గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో పాల్గొన్నారు. వీరి వెంట కౌతాళం తహసీల్దార్ మల్లికార్జునస్వామి, డిప్యూటీ తహసీల్దార్ రజినీకాంత్ రెడ్డి, వీఆర్వోలు నరసింహులు, రంగస్వామి ఉన్నారు.

హాస్టల్‌ను ప్రారంభించాలి

మంత్రాలయం, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రచ్చుమర్రి మోడల్ స్కూల్‌లో ఉన్న హాస్టల్‌ను తెరిపించి విద్యార్థులకు న్యాయం చేయాలని రాయలసీమ అభ్యుదయ విద్యార్థి ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి ఖాజా డిమాండ్ చేశారు. మంగళవారం మోడల్ స్కూల్ హాస్టల్ మూత పడటంపై విద్యార్థులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు నెలల క్రితం హాస్టల్‌లో విద్యార్థిని ఆత్మహత్య చేసుకోవడంతో హాస్టల్ మూత పడిందని తెలిపారు. విద్యార్థుల్లో మనోధైర్యం నింపి, అవగాహన కల్పించి హాస్టల్ సౌకర్యం కల్పించాలని కోరారు. విద్యార్థినులు హాస్టల్‌లో లేకపోవడంతో, వేరే పాఠశాలకు వెళ్లారని, వలస వెళ్తున్న విద్యార్థులకు హాస్టల్ సౌకర్యం ఎంతగానో మెరుగుపడుతుందన్నారు. వెంటనే హాస్టల్‌ను తెరిపించి విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు.



ముగిసిన గ్రామ సభలు

- ఎమ్మిగనూరు మండలంలో 1,074, పెద్దకడబూరులో 1,624 అర్జీలు

ఎమ్మిగనూరు రూరల్/పెద్దకడబూరు, నవంబరు 12(ఆంధ్రజ్యోతి): రైతులకు రీ సర్వేలో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన గ్రామ సభలు మంగళవారంతో ముగిశాయి. ఎమ్మిగనూరు మండలంలోని 16 గ్రామ పంచాయతీల్లో నిర్వహించిన గ్రామ సభల్లో మొత్తం 1,074 అర్జీలను రైతులు రెవెన్యూ అధికారులకు అందజేశారు. అలాగే పెద్దకడబూరు మండలంలోని 20గ్రామ పంచాయతీల్లో మొత్తం 1,624 అర్జీలను రైతులు రెవెన్యూ అధికారులకు అందజేశారు. రైతులు అందించిన అర్జీలను పరిశీలించి వాటి సమస్యలను పరిష్కరిస్తామని ఎమ్మిగనూరు, పెద్దకడబూరు తహసీల్దార్లు శేషఫణి, శ్రీనాథ్‌లు తెలిపారు. ఇంకా రైతులకు ఏవైనా భూ సమస్యలు ఉంటే నేరుగా తమ దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవచ్చని తెలిపారు.

భక్తులకు రాఘవేంద్రుని నిజ బృందావన దర్శనం

మంత్రాలయం, నవంబరు 12(ఆంధ్రజ్యోతి): రాఘవేంద్రస్వామి భక్తులకు నిజబృందావన దర్శనం ఇచ్చారు. మంగళవారం ఏకాదశి సందర్భంగా బృందావనానికి జరిగే అభిషేకాలు, అలంకరణ, రథోత్సవాల ఊరేగింపు బంద్ చేశారు. మఠం పీఠాధిపతి సుబుధేంద్ర తీర్థులు కేవలం బృందావనానికి నిర్మల విసర్జనం, క్షీరాభిషేకం నిర్వహించారు. రాఘవేంద్రస్వామి నిజ బృందావనాన్ని భక్తులు దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.

జాబ్ మేళాలో 48 మందికి ఉద్యోగాలు

ఎమ్మిగనూరు టౌన్, నవంబరు 12(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతీ యువకులకు జాబ్ మేళా నిర్వహించారు. మేళాలో ఐఐఎఫ్ఎల్, టాటా క్యాపిటల్, అరబిందో ఫార్మా, ఎస్‌బీఐ లైఫ్ మొదలగు కంపెనీలు పాల్గొన్నాయి. 72మంది నిరుద్యోగులు హాజరుకాగా 48 మంది ఉద్యోగాలకు ఎంపిక అయ్యారు. కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రసాద్, కళాశాల సిబ్బంది, స్కిల్ డెవలప్‌మెంట్ అధికారి సాయితేజ, శ్రీనివాసులు పాల్గొన్నారు.

క్షయ నిర్ధారణ అయితే ఉచితంగా మందులు

గోనెగండ్ల, నవంబరు 12(ఆంధ్రజ్యోతి): క్షయవ్యాధి నిర్ధారణ అయితే ఉచితంగా మందులు పంపిణీ చేస్తామని టీబీ నివారణ సూపర్‌వైజర్ వేణుగోపాలాచారి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణలో ఉచిత టీబీ మొబైల్ ఎక్స్‌రే పర్యటనలో భాగంగా 100 మందికి టీబీ(క్షయ) వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేశారు. వైద్యులు మాట్లాడుతూ వైద్య పరీక్షలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని, టీబీ వ్యాధి గ్రస్తులకు గుర్తించిన వెంటనే ఉచితంగా మందులు అందజేస్తామని తెలిపారు. మండలంలో 15వ తేది వరకు ఉచిత టీబీ మొబైల్ ఎక్స్‌రే వాహనం పర్యటిస్తుందని తెలిపారు. 14న ఒంటెడుదిన్నె, 15న కున్నూరు గ్రామంలో టీబీ వాహనం పర్యటిస్తుందన్నారు. ఆయా తేదీల్లో పరిసర గ్రామాల ప్రజలు వచ్చి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో టీబీవ్యాధి నివారణ సూపర్‌వైజర్ మహేంద్ర, సిబ్బంది పాల్గొన్నారు.





